

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 27 , అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి




16లో.. వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద

# మినీ జాతర నిర్వహణకు రంగం సిద్ధం



2 లో..

- మినీ జాతర తేదీలు వెల్లడించిన పూజారులు
- గద్దెల సన్నిధిలో సమ్మక్క సారలమ్మ, పగిడెద్దరాజు, గోవిందరాజు పూజారుల సమావేశం
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 12, 2025 బుధవారం నుండి 15 వరకు నిర్వహణ
- తేదీలు 12,13,14,15 నాలుగు రోజుల పాటు జాతర నిర్వహిస్తాం
- భక్తులు వచ్చి మొక్కులు సమర్పించాలని కోరిన పూజారులు
- పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహణ



పూజారుల (వడ్డెలు) సంఘం
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం
శ్రీ సమ్మక్క - సారలమ్మ (తాడ్వాయి) మండలం,
ములుగు జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

తాడ్వాయి, ప్రభాతవార్త : కోట్లాది మంది భక్తులు ఎదురు చూసే మినీ జాతర రానే వచ్చింది. సమ్మక్క, సారలమ్మ, పగిడెద్దరాజు, గోవిందరాజుల మహా జాతర అనంతరం సంవత్సర కాలానికి మినీ మేడారం జాతరను నిర్వహిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించడానికి పూజారులంతా సన్నద్ధమయ్యారు. ప్రతి రోజు వేలాది మంది భక్తులు మేడారాన్ని సందర్శించి మొక్కిన మొక్కులు చెల్లించి తిరిగి వెళ్తుంటారు. మహాజాతర వల్లే మినీ జాతర కూడా అంగరంగ వైభవంగా పూజారులు నిర్వహిస్తుంటారు. అందుకు గాను భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతుంది.

## దాబా హోటలలో ఉడికీ ఉడకని చికెన్..!

జనగామ టౌన్, ప్రభాతవార్త :
దాబా హోటళ్లలో బిర్యానీ తినాలంటేనే ప్రజలు జంకే పరిస్థితులు తీసుకవస్తున్నారు సదరు హోటళ్ల యజమానులు. అలాంటే సంఘటనే జనగామ జిల్లాకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... బచ్చన్నపేట మండలం కొడ్వటూరుకు చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్ రోడ్డులోని ఓ దాబాలో అతడి స్నేహితుడితో కలిసి చికెన్ బిర్యాని తినేందుకు గాను ఆర్డర్ వేశారు. ఈక్రమంలో వారు చికెన్‌బిర్యానీ వడ్డించగా కస్టమర్ చికెన్ ముక్క తినేందుకు గాను చూడగా ఉడికీ ఉడకక పోవడంతో సర్వర్‌ని పిలిచి అడగ్గా హోటల్ యజమాని వచ్చి సమాధానం చెబుతారని వెళ్లిపోయాడని, కొద్దిసేపటికి వచ్చిన తరువాత యజమాని రాగా విషయం అడగడంతో చికెన్‌కు కలర్ వేశామని అందుకే ఎరుపుగా ...



2లో..

## జిల్లాలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు

ఓటరు నమోదుశాతం పెంచడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



2లో..

## నరకాసుర వధ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి



9లో..

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

ఈ నెల 30న ఉర్సుగుట్ట వద్ద నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు రావాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవ కమిటీ కన్వీనర్ పల్ల రవి ఆధ్వర్యంలో నరకాసుర వధ గోడ పత్రికను మంత్రి కొండా సురేఖ హన్మకొండ రామ్ నగర్‌లోని మంత్రి నివాసంలో ఆవిష్కరించారు.

# మినీ జాతర నిర్వహణకు రంగం సిద్ధం




మొదటిపేజీ తరువాయి

## మినీ జాతర తేదీలు వెల్లడించిన పూజారుల

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే మినీ జాతర తేదీలను శనివారం వెల్లడించారు. పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క,సారలమ్మ, పగిడెద్దరాజు, గోవిందరాజు పూజారులంతా గద్దెల వెనుక దేవాదయశాఖ డైనింగ్ హాలులో సహావేశమయ్యారు. ఈ విషయాన్ని దేవాదయశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, మంత్రి సీతక్కకు , ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమశాఖకు మినీ జాతర తేదీలను లిఖిత పూర్వకంగా విషయం తెలియజేశారు. ఫిబ్రవరి 12 బుధవారం నుండి 15 వ తేదీ వ రకు నిర్వహిస్తాం, తేదీ 12,13,14,15 ఈ నాలుగు రోజుల పాటు జాతర నిర్వహణ ఉంటుందని, భక్తులు వచ్చి మొక్కులను సమర్పించుకోవాలని పూజారులు కోరారు.

## మినీ జాతరను దృష్టిలో పెట్టుకొని అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి :

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే మినీ జాతరను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, కార్యదర్శి గోపాలరావు, చందా రఘుపతిరావు, ఆలయ కమిటీ అర్చకులు, సిద్దబోయిన అరుణ్ కుమార్‌లు కోరారు. ముఖ్యంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందు జంపన్న వాగులో స్నానాలు చేసేందుకు నల్లాలు ఏర్పాటు చేయాలి. భక్తులకు త్రాగునీటికి ఇబ్బందులు


పూజారుల (వడ్డెలు) సంఘం
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం

పడకుండా చూడాలి. భక్తులు సంచరించే ఏరియాల్లో పారిశుధ్యం లేకుండా ఉండేందుకు జిల్లా పంచాయతీ అధికారి పనులను చేపట్టాలి. విద్యుత్ సౌకర్యం కూడా రాత్రి పగలు ఎళ్ల వేలలా భక్తులకు అందుబాటులో ఉండాలి. భక్తుల సంఖ్య ఎక్కువైనందున రాత్రి వేళల్లో కూడా అమ్మవార్లను దర్శించుకునేందుకు చాలా మంది ఇష్టడతారు. విద్యుత్ లైట్లు ఉన్నట్లయితే రాత్రి వేళల్లో దర్శనాలు అవుతాయి. ఈ కార్యక్రమంలో పూజారులు కొక్కెర కృష్ణ, అ భ్యుదయ సంఘం అధ్యక్షుడు జనార్దన్, పూజారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాబా హోటల్‌లో ఉడికీ ఉడకని చికెన్..!



మొదటిపేజీ తరువాయి



ఉందని నిర్లక్ష్యపు సమాధానంతో వ్యవహరించినట్లు బాధితులు తెలియచేశారు. ఈక్రమంలో అక్కడే ఉన్న ఓ ప్రజాప్రతినిధి మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారునేరుగా సదరు దాబా హోటల్‌కు చేరుకుని విషయంపై మాట్లాడి దాబా హోటల్‌కు తాళాలు వేసి మూసివేశారు. కాగా, దాబా హోటళ్లలో ఇష్టారాజ్యంగా ఉడికీ ఉడకని ఆహారపదార్థాలతో ప్రజల ఆరోగ్యాలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఫుడ్‌సేఫ్టీ అధికారులు తగినచర్యలు తీసుకోవాలని బాధితులతోపాటు పలువురు ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటరు నమోదుతోపాటు ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యంగా జిల్లాలో విస్తృతంగా స్వీప్‌కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వీప్ కార్యక్రమాలలో నోడల్ అధికారిగా డీఆర్‌డీవో పీడీ వసంత తోపాటు ఎలెక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలెక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లాస్థాయి అధికారులు సమన్వయంగా పనిచేయనున్నారని, ఓటర్ జాబితా సవరణ 2024-25కు సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వీప్ ప్రోగ్రాం కింద ఎలక్టోరల్‌రోల్‌లో పేరు నమోదు, ఎలక్టోరల్ రోల్‌లో వారి ప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడం గురించి ఓటర్లకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జనవరి 1, 2025 నాటికి 18సంవత్సరాలు నిండి ఉండే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. నవంబరు 1వ తేదీన అన్ని ఇంజనీరింగ్, డిగ్రీ మెడికల్, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీల్లో ఓటరు నమోదు కార్యక్రమాలు, ఎలెక్టరోల్ లిటరసీ క్లబ్స్ నిర్వహణ ఉంటుందని, దీనికి సమన్వయ అధికారులుగా డీఈవో, డీఐఈవో, అన్నికాలేజీల ప్రిన్సిపాల్స్, ఇఆర్‌ఓ/ ఎఈఆర్‌ఓలు ఉంటారని తెలిపారు. నవంబరు 2న జిల్లా యువజన క్రీడల అధికారి జిల్లా ఉపాధి అధికారి, బూత్‌లెవల్‌లో యువతకోసం ఎన్‌రోల్మెంట్ క్యాంప్స్ నిర్వహిస్తారన్నారు. నవంబరు 7న గిరిజన గ్రామాలలో ఎన్‌రోల్మెంట్ క్యాంప్స్ ఏర్పాటు ఉంటుందని, వీటికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ఇఆర్‌ఓ, ఏఈఆర్‌ఓ సమన్వయ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. నవంబరు 8న అడిషనల్ పీడీ, డీఆర్‌డీవో, మెప్మా పీడీ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొదటిసారి ఓటరుగా నమోదు అయ్యేవారికి అలాగే కొత్తగా పెళ్లి అయిన మహిళలను ఓటరుగా నమోదు చేయించడం అలాగే వారికి ఓటుహక్కుపైన అవగాహన కల్పిస్తారన్నారు. అదేరోజు మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి, అడిషనల్ పీడీ డీఆర్డఈవో, మెప్మా పీడీ ఈఆర్వో/ఏఈఆర్వోల ఆధ్వర్యంలో మండల, అసెంబ్లీ, జిల్లాస్థాయిలో రంగోలి, మెహందీ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించనున్నారని తెలిపారు. నవంబరు 12న డీఈఓ, డీఐఈఓ ఆధ్వర్యంలో స్కూల్స్, కాలేజీలో ఎలెక్టరోల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేసి భవిష్యత్‌లో ఓటరుగా మారే విద్యార్థులకు ఓటుహక్కుపైన అవగాహన కల్పిస్తారు. నవంబరు 19న ఈఆర్వో, ఏఈఆర్వోల ఆధ్వర్యంలో చునవ్ పాఠశాల, బూత్‌లెవల్ అధికారుల క్యాంపైన్ గురించి క్షేత్రస్థాయిలో ఎలక్టరోల్ పద్ధతిపైన ఓటరులకు అవగాహన కల్పించనున్నారు. నవంబరు 26న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి, అడిషనల్ పీడీ డీఆర్‌డీఓ, మెప్మా పీడీ, ఇఆర్వో/ఏఈఆర్వో, ఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకస్థాయిలో ర్యాలీ 2కె రన్, మానవహారం తదితర కార్యక్రమాలతో ఓటరులకు అవగాహన కల్పిస్తారన్నారు. వచ్చేనెలలో వివిధ తేదీల్లో జరిగే స్వీప్ కార్యక్రమాలలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసి ఓటరు నమోదు అలాగే ఓటింగ్ శాతం పెరగడంలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాలని కలెక్టర్ కోరారు.

# ప్రభుత్వ బడిని అందుబాటులో ఉంచాలి

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని క్రాంతిపురం రాజయ్యనగర్ గ్రామాలను మూల ఆదివాసీకు గిరిజన సంఘం నాయకత్వం సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు రేగా ఆంధ్రయ్య మాట్లాడుతూ ఆ గ్రామాల ఆది వాసులు గత 30 సంవత్సరాలుగా ఇక్కడే నివా సం ఉంటున్నారని, అయినప్పటికి ప్రభుత్వం వీరుపై చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. ఈ రెండు గ్రామాలు సుబ్బంపేట పంచాయతీ పరిధిలో ఉన్నాయని, ప్రాథమిక పాఠశాలను నడిపేందుకు అర్హత కలిగిన విద్యార్థుల సంఖ్య ఈ రెండు గ్రామాల పరిధిలో ఉన్నారని అన్నారు. అయినప్పటికి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను నిర్మించలేదని అన్నారు.ఇది కేవలం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. కాబట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల భయాం దోళనలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. తక్షణమే ఈ రెండు గ్రామాల పరిదిలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని ఆదివాసీ బిడ్డలకు చదువును చేరువ చేయాలని కోరారు. లేని యెడల భవిష్యత్తులో రెండు గ్రామాల ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది గోపాలాకృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలానికి చెందిన రాములు, వెంకటేశ్వర్లు అనారోగ్యానికి గురై ఇటీవల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోగా ఆ నిధి మంజూరైంది. దీంతో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంక ట్రావు స్వయంగా వారి ఇండ్ల వద్దకు వెళ్ళి రాములుకు రూ.56వేలు, వెంకటేశ్వర్లుకు రూ.9వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మండల నాయకులు సుధాకర్, వెంకటేశ్వర్లు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

## -మణుగూరు ప్రభుత్వం ట్రైబల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(బాలికల)ను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:

విద్యార్థులకు టైం టేబుల్ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ ట్రైబల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(బాలికల)ను, హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. తొలుత విద్యార్థులకు అందజేసే భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తర్వాత హాస్టల్ రికార్డులను, స్టోర్‌రూంను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తుందని, విద్యార్థులకు మంచి



నాణ్యమైన భోజనం అందజేయాలన్నారు. విద్యార్థుల భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదుకోవాలని అన్నారు. హాస్టల్‌ల్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

*మహాముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్,వరంగల్ , జి.అంజన్‌రావు మరియు డిస్ట్రిక్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ భూపాలపల్లి వి.శ్రీనివాస్ ఆదేశాల అనుసారం కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మహాముత్తారం మండలాలలోని బోర్లగూడెం,పోచంపల్లి, స్తంభంపల్లి, సింగారం, గాజారాంపల్లి మరియు పెగడపల్లి గ్రామాలలో నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి 8 కేసులు నమోదు చేసి 4 నాటు సారాయి నిర్వాహకులను అరెస్టు చేసి 43 లీటర్ల నాటు సారాయి, 5 కిలోల పట్టిక, 7 కిలోల ఈస్ట్, 3.6 లీటర్లు మద్యం, 5.6 బీరున మరియు 150 కిలోల చక్కరను స్వాధీనం చేసికొని, 2300 లీటర్ల చెక్కర పానకంను ధ్వంసం చేసినట్లు శనివారం తెలిపారు. గ్రామాలలో ఎవరైనా నాటుసారాయి అమ్మినా, తయారు చేసినా, రవాణా చేసినా చట్టం ప్రకారం చర్యలు వుంటాయని తెలిపారు. ఈ దాడులలో డిటిఎఫ్ ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ ఎస్.రాజ సమ్మయ్య, కాటారం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.కిష్టయ్య, ఎన్ఫోర్స్మెంట్ ఏసీ వరంగల్ సిబ్బంది ఎన్.రజిత, హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, శ్రీకాంత్, కానిస్టేబుల్లు వెంకట్ రాజు, సునీల్, వెంకన్న, వరుణ్, శివ తదితరులు ఉన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోల్తి రవికుమార్

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోల్తి రవికుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాంయాదవ్ మరియు వరంగల్ జిల్లా ఇంచార్జ్ సోల్తి సారయ్య నియమిస్తూ ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో సోల్తి రవికుమార్ వివిధ ప్రజాసంఘాలలో పని చేసినందుకు గాను ఈ పదవిలో నియమించడం జరిగిందన్నారు.ఈ నియమకానికి సహకరించిన వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేష్ తదితరులు నా నియమకానికి సహకరించిన వారికి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

*దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొంది స్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23, 24, 25 తేదీల్లో గురుకుల సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్‌లో 35మంది విద్యార్థులు వివిధ భాగాల్లో ప్రణయ్ 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్ ప్రథమ బహుమతులు దినేష్, సాయి, మొక్కజొన్నలు టెన్నికాయిట్ విభాగంలో ద్వితీయ బహుమతి వేణుకుమార్, డిస్క్ విభాగంలో ద్వితీయ బహుమతులు పొందారన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ప్రణయ్, వేణుకుమార్, భరత్‌నాయక్, నాగరాజులు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణ చేయాలి

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్**

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.నర్సంపేట పట్టణంలోని మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో కులగణన జరిగి స్థానిక ఎన్నికలు జరుగక ముందే జనగామ జిల్లా పేరును మార్చాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారిన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగితే బాగుంటుందన్నారు.తెలంగాణా రాష్ట్ర గీత కార్పొరేషన్‌కు చైర్మన్ పాలక మండలిని నియమించడంతో పాటు కార్పొరేషన్ నిర్వహణ కోసం 500కోట్లు బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు.గత ప్రభుత్వం హయాంలో గీత కార్మికులకు చెల్లించాల్సిన బీసీ కార్పొరేషన్ బకాయిలు,పెండింగ్‌లో ఉన్న ఆబకారి శాఖ ఎక్స్‌గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.తాటి చెట్లపై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షలు శాశ్వతంగా వికలాంగులయిన వారికి ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలన్నారు.యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మునగ ఆకులో సమృద్ధి పోషకాలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిఆర్‌డివో కౌసల్యాదేవి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పప్పుతో పాటు మునగాకును జోడించి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో సరళ మాట్లాడుతూ ఇదే రకంగా వారంలో రెండు సార్లు పప్పు, మునగాకును కలిపి వడ్డించాల్సిందిగా అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, హెడ్మాస్టర్లు, సీసీలు, మంజుల, శ్రీలత, మాణిక్యం, సుజాత, వీవోఏలు, రమేష్, లత, రమ, ఆమని, స్వరూప, అనిత, కుమారస్వామి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిబాపూలే విగ్రహ ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

**-బీసీ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



పట్టణంలోని సెంట్రల్ బ్యాంకు ఎదురుగా అంగడి సెంటర్ దగ్గరలో ఉన్న సెంట్రల్ బ్యాంకు ముందు గత కొన్ని సంవత్సరాల నుండి మహాత్మ మహనీయులైన జ్యోతిబాపూలే ఆయన సతీమణి, సావిత్రిబాయిపూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా నర్సంపేట మున్సిపల్ కమీషనర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజినీకాంత్ అడ్వకేట్, బేతి విశ్వబంధు భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాంకుమార్‌యాదవ్, గట్టు ఆనంద్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఒడ్డెపల్లి రమేష్, మర్రి క్రాంతికుమార్, గోపగాని నాగరాజు, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



పట్టణ శివారు అయ్యప్ప టెంపుల్ ఏరియాలో పేకాట ఆడుతున్నారనే సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ రవికుమార్, దాడి చేసి పలువురును పట్టుకున్నారు. పట్టుకున్న వారిలో గొడిశాల కాంతయ్య, ఆంగోతు వెంకన్న, బత్తుల కుమార్, బండి వేణు ఉన్నాట్లు తెలిపారు. వీరి నుంచి 3560 రూపాయల నగదు నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## రైతుల భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆకంక్షలు విధిస్తున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



రైతుల భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రైతులను ఆకాంక్షలు విధిస్తున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్ అన్నారు. నల్లబెల్లి మండలం వివిధ గ్రామాల నుండి భూమి కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతుల పట్ల ఆంక్షలు విధిస్తూ రైతులను రైతులకు ఇబ్బంది చేస్తున్నారని అన్నారు. రైతులకు స్లాట్ బుకింగ్ అయిన భూమి కోర్టు ఆదేశాలతో తప్ప రిజిస్ట్రేషన్ నిలుపుదల చేసే అధికారం తహసీల్దార్‌కు లేదని అన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్ స్పందించి రైతులను ఇబ్బంది గురి చేస్తున్న నల్లబెల్లి తహసీల్దార్ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. బీసీ సంఘం జిల్లా నాయకులు, పల్లె పర్వతాలు, ఒడెల రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా బొట్ల పవన్

*నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు ఉద్యమించి, అనేక పోలీస్ కేసులకు గురై కోర్టుల చుట్టు తిరుగుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే దాక ఉద్యమించిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన అడ్వకేట్ బొట్ల పవన్‌ని నర్సంపేట డివిజన్ అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, సామాజిక, భౌగోళిక, తెలంగాణ కోసం ఇక నుండి పనిచేస్తానని డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బొట్ల పవన్ తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులందరినీ సంఘటితం చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నెలకు ప్రతి ఉద్యమకారుడికి 25వేల పెన్షన్ సౌకర్యం, 250 చదరపు గజాల ఇంటి స్థలం, డబుల్‌బెడ్ రూమ్, ఇల్లు ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డులు, బస్సు రైల్ సౌకర్యం, జార్ఖండ్ రాష్ట్రం తరహాలో ఇవ్వాలని కోరారు. తమ ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్‌కి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మూఢనమ్మకాలను బలోపేతం చేస్తున్న బిజెపి

*నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

దేశంలో అనేక సమస్యలు పట్టని బిజెపి ప్రభుత్వం మూఢనమ్మకాలను బలోపేతం చేస్తుందని సిపిఎం జిల్లా నాయకులు బి.సమ్మయ్య అన్నారు. శనివారం నల్లబెల్లి సిపిఎం గ్రామ మహాసభ బొడిగే సమయ్య ఇంటిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక రకాల సమస్యలు ఉన్నా ఇప్పటికీ బిజెపి వాటి సమస్యలు పరిష్కరించకుండా మూఢనమ్మకాలను బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తుందని రాబోయే కాలంలో అనేక రకాల ఘర్షణలకు అవకాశం ఇచ్చే విధంగా ఉన్నదని శాస్త్రీయంగా అధ్యాయనం చేయాలని అన్నారు. శాఖ కార్యదర్శిగా బొడిగే సమ్మయ్య, ఎన్నిక అయ్యారు. కే.క్రాంతికుమార్, నారాయణస్వామి, సారయ్య, పల్లెరవి, మనోహర్ వీరాచారి పాల్గొన్నారు.

కాటారం వార్త

# ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

*కాటారం, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)*

కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహార్ రావు, పలిమల మండలాలకు 48 సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లబ్దిదారుల ఇంటికి నేరుగా వెళ్ళి పంపిణీ చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు పిఏ చంద్రశేఖర్ తెలిపారు. కాటారం మండలము 8 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మలహార్ రావు మండలానికి 22 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మహాముత్తారం మండలానికి 6 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మహాదేవపూర్ మండలానికి 10 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, పలిమల మండలానికి 2 సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్దిదారి చేతికి అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలము 8 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మలహార్



రావు మండలానికి 22 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మహాముత్తారం మండలానికి 6 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మహాదేవపూర్ మండలానికి 10 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, పలిమల మండలానికి 2 సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసి ఇప్పించారు. శనివారం మలహార్ రావు మండలం తాడిచర్ల, గాదంపల్లి, అడవాలపల్లి, నాచారం, అన్సన్‌పల్లి, ఎడ్లపల్లి, వల్లెంకుంట, ఇప్పలపల్లి, పెద్ద తూండ్ల, కాటారం మండలంలో కాటారం, గారేపల్లి, దామెరకుంట, చిదినపల్లి, గుమ్మల్లపల్లి, జాదారావుపేట, గ్రామాలకు చెందిన చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి గౌరవ మంత్రి గారి ఆదేశాల మేరకు అందజేయడం జరిగింది. మహాముత్తారం మండలంలో కొర్లకుంట, యామన్‌పల్లి, బోర్ల గూడెం, మహాదేవపూర్ మండలంలో మహాదేవపూర్, బెగ్లూర్, రావల్లికోట, ఎలకేశ్వరం, పలిమెల గ్రామాల లబ్దిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు. మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరు వారి ప్రభుత్వ వ్యక్తిగత (పిఏ) సహాయకులు ఆకుల చంద్రశేఖర్ గారు వారి గ్రామానికి వెళ్ళి వారి ఇంటి వద్ద ఈ చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ దంపతులు

*రేగొండ, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)*



మండలంలోని కోడవటంచ సుప్రసిద్ద శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని శనివారం ములుగు అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి సతీ సమేతంగా కుటుంబ సభ్యులకు ఆలయానికి రావడంతో ఆలయ సిబ్బంది అధికార లాంచనాలతో స్వాగతంపలికి స్వామి వారి ఆలయంలోకి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆలయంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి దర్శన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరన వెంట మండల ఆర్ఐ జూపాక నరేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజు, ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, సొన్నాయిల సుధాకర్, నాగుల సుదర్శన్ పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధ మహాసభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*రేగొండ, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)*

శనివారం వరంగల్ జిల్లా కేంద్రంలో డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ధర్మ యుద్ధ మహాసభకు ఉమ్మడి రేగొండ మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని చెప్పినప్పటికి నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నాడని ఆరోపిస్తూ వెంటనే వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరుకు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, రాష్ట్ర నాయకులు మైస రమేష్ మాదిగ, గోరికొత్తపల్లి మండల గౌరవ అధ్యక్షులు జూపాక బాబురావు, కొత్తపెల్లి మండల అధికార ప్రతినిధి అల్లూరి సురేష్, గోరికొత్తపల్లి మండల ఉపాధ్యక్షులు కోలేపాక శ్రీను, కాడపాక రమేష్, జూపాక శ్రీను, మండల ప్రచార కార్యదర్శి దైనంపల్లి వెంకన్న, సహాయ కార్యదర్శి ఈర్ల సదానందం, సభ్యులు కేతపాక లింగయ్య, ఈర్ల సురేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**-మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

*గణపురం, అక్టోబర్ 26,(ప్రభాతవార్త)*



రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అని గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని రెండు పంటల నుండి ఊరిస్తున్న బోనస్, రైతు భరోసా అసంపూర్తిగా ఋణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు అన్నారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాక మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు రైతులకు క్షమాపణ చెప్పాలని, డిమాండన చేశారు. రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఇప్పటి వరకు రైతులను రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతున్నారని, యాసంగి, వానాకాలం పంటలకు రైతు భరోసా ఇవ్వలేదని, వరి పంటకు 500 బోనస్ ఇస్తానని చెప్పి మాట తప్పారని, మళ్ళీ ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ ఇస్తానని అనడం సిగ్గుచేటని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించిన పక్షంలో రానున్న రోజుల్లో రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే దినోత్సవం

*గణపురం,అక్టోబర్ 26, (ప్రభాతవార్త)*



మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలోని శనివారం ఫ్రూట్స్‌డేను ఘనంగా నిర్వహించారు. మొక్కల నుండి లభించే వివిధ రకాల పండ్ల ప్రాముఖ్యత, నిజ జీవితంలో వినియోగం పై ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పండ్ల ఆకృతులు వేషధారణ, క్విజ్ నృత్య ప్రదర్శనలతో పాఠశాలను పండ్ల తోటగా మార్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ పండ్లు ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన అవసరమైన ఆహారంలో ముఖ్యమైన అవసరమైన విటమిన్లు ఖనిజాలకు అందిస్తాయని అన్నారు. పిల్లలకు, తల్లిదండ్రులకు పోషకాహార ఆరోగ్య ప్రయోజనాలపై మరింత అవగాహన పెంచడానికి ఫలవంతమైన ఆలోచనలు కలుగజేయడానికి, ఉత్తమ జీవన విధానానికి నాంది పలుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్ ఉపాధ్యాయినిలు రేవతి, రూప్సీ, స్వర్ణలత, కాళేశ్వరి, హీనా, లక్ష్మి, శ్వేత, దివ్య, వనజ తోపాటు పి.డి మోహన్, రమేష్‌లు పాల్గొన్నారు.

# గణపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మండలంలో అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన**

**-మండలంలో సుమారు 12 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

*గణపురం, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)*

గణపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధ చేస్తా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని గాంధీనగర్ గణపురం సీతారాంపూర్, నగరంపల్లి, ధర్మారావుపేట, పరుశురాంపల్లి, వెంకటేశ్వర్లపల్లి, చెల్పూర్ గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలకు రోడ్లకు సుమారు 12 కోట్లతో శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులైతే ఆ ప్రాంత నియోజకవర్గం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని అన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని మోడల్ అంగన్వాడి కేంద్రంగా చేయడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయన స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, గణపురం రైతు సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, చెల్పూర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి, ఎండీడ చోటేమియా, విడిదినేని అశోక్ కట్కూరి శ్రీనివాస్, పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున గౌడ్, బోనాల రాజమౌళి, తాళ్లపల్లి భాస్కరరావు,అంగన్వాడి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

*రేగొండ, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)*




మండల కేంద్రానికి చెందిన చల్ల బతకయ్య శనివారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మృతుల కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య పరామర్శించారు బతకయ్యక పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చి ఓదార్చారు. ఆయన వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కూరాకుల మల్లయ్య, నాయకులు గడ్డం బాబు, చల్ల విక్రమ్ తదితరులు ఉన్నారు.

# కష్ట జీవుల ఉద్యమ కెరటం ఓంకార్

**-వర్గ సామాజిక జమితి ఉద్యమాలే ఓంకార్‌కు ఘన నివాళి**

ప్రభాతవార్త- బాలసముద్రం:

సమ సమాజ స్థాపనకు మార్క్సిజమే ఏకైక మార్గమని దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతూ అశువులు బాసిన అమరజీవి మద్దికాయల ఓంకార్ కష్టజీవుల ఉద్యమ కెరటం అని, వర్గ సామాజిక పోరాటాల నిర్మాణమే ఆయనకు ఇచ్చే ఘన నివాళ్లని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నగ్ర ప్రతాప్‌నగర కార్యదర్శి నుంచు జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) వ్యవస్థాపకులు అమరజీవి మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో అవినీతి అక్రమాలు ప్రలోభాలు రాజ్యమేలుతున్నాయని నీతి నిజాయితీ విలువలు కనుమరుగై ప్రజలకు చెందాల్సిన సంపద పెట్టుబడుదారులు పాలకులు మమేకమై దోచుకు తీంటున్నారని ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్నారని ఇలాంటి పరిస్థితులలో విలువలతో కూడిన ప్రజా జీవితాన్ని గడిపి కష్టజీవులకు




కావలసిన అవసరాలైన భూమి, భుక్తి, ఉపాధి విద్య వైద్యం తదితర సౌకర్యాలు కల్పించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ఆదర్శాలను ఆశయాలను పునికి పుచ్చుకొని దోపిడిదారులైన పెట్టుబడిదారులకు భూస్వాముల వారికి అండగా నిలిచే పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక ఉద్యమాలను నెలకొల్పాలని అందుకు ప్రతి కార్యకర్త పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నగర నాయకులు ఐతం నగేష్, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, నలవెల రవి, మల్లికార్జున్, గోవర్ధన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




# పరకాల నుండి గుంటూరు నూతన బస్ సర్వీస్

**ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

పరకాల,ప్రభాతవార్త:



పరకాల డిపో నుండి వయా కాళేశ్వరం మీదుగా గుంటూరుకు నూతన బస్ సర్వీస్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. పరకాల బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు స్వయంగా ఎమ్మెల్యే బస్సును నడిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణకు ప్రయాణీకుల సౌకర్యానికి కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణీకులను సురక్షితంగా గమ్య స్తానాలకు చేర్చే భాద్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. నియోజక వర్గంలో ప్రతీ గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

**-సిపిఐ శత వార్షికోత్సవాలను వాడవాడలా నిర్వహించాలి**

**-సిపిఐ ర్ట్రాష సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు**

ప్రభాతవార్త-బాలసముద్రం:

జమిలి ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం భారత సమాఖ్య విధానానికి విరుద్ధం అని సిపిఐ రాష్ట్ర సహ్యాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సమావేశం ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి నోటీ జమిలి ఎన్నికల మాట వినబడుతున్నదని, కేవలం పెట్టుబడిదారుల కోసమే జమిలి ఎన్నికలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. జమలి ఎన్నికలు మన దేశంలో సాధ్యం కాదని, అది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను పూర్తిగా అణిచివేసేందుకు జమిలి ఎన్నికల పాట అందుకున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, వాటి నుండి ప్రజల దృష్టికి మరల్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుదని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థ రోజు రోజుకు విస్తరించడం వల్లనే నిరుద్యోగం, నిత్యవసారల ధరలు పెరుగుతున్నాయన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాల అడిగిడుగున్న సందర్భంగా సిపిఐ శత దినోత్సవ వేడుకలను సంవత్సరం పాటు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల గడుస్తున్న సందర్భంగా పార్టీని గ్రామ



గ్రామానికి విస్తరించాలని, వాడవాడలా శత సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. పేవానికి ఇళ్ల స్థలాలు, పక్కా ఇండ్లు నిర్మించే వరకు భూ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను నిలబెట్టి ప్రజా సమస్యలను పరిష్కారం దిశగా పయనించాలని, ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం, ఉపాధి కోసం ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మండల సధాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు ఉంట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతక్షష్, నక్కిర్తి, ఓదేలు, జక్కు రాజుగౌడ్, మంచాల రమాదేవి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, శంకర్‌నాయక్, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, రాసమల్ల దీన, కే.వెంకటరమణ, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి, కండె నరసయ్య, మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఇంటి వద్దకే టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఇకపై హనుమకొండ కార్గో నుండి జంట నగరాలైన హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నేటి నుండి ఇంటి వద్దకే టీజీఎస్ ఆర్టీసీ కార్గో లాజిస్టిక్ ద్వారా హోమ్ డెలవరీ సదుపాయాన్ని ప్రారంభించినట్లు ఖమ్మం వరంగల్ జిల్లాల ఏటీఎం పవన్ కుమాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. టిజిఎస్ ఆర్టీసీ కార్గో మరియు పార్సెల్ సర్వీసెస్ ద్వారా వినియోగదారులు హోమ్ డెలవరీ సదుపాయాన్ని పొందవచ్చు అని ఏటీఎం పవన్ కుమార్ అన్నారు. హోమ్ డెలవరీ సదుపాయం కొరకు వినియోగదారులు హైదరాబాద్ నందు గల తమ పూర్తి చిరునామా ఫోన్ నెంబర్ మరియు పిన్‌కోడ్ తెలపాల్సి ఉంటుందని పవన్ కుమార్ అన్నారు. పార్సిల్ యొక్క బరువు ఆధారంగా హోమ్ డెలవరీ కొరకు అదనపు చార్జీలు పార్సిల్ బుకింగ్ సమయంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కావున ఇట్టి సదావకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఆర్టీసీ ఖమ్మం వరంగల్ రీజియన్‌ల ఏటీఎం పవన్ కుమార్ తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

ప్రభాతవార్త- సుబేదారి:



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్, హనుమకొండ జిల్లాల బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో బీసీ కుల సంఘాల సన్నాహకర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ హనుమకొండ కలెక్టరేట్ నందు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే అంశంపై జరిగే సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ బీసీ కుల సంఘాల నాయకులు హాజరై బీసీల నినాదాన్ని తెలియజేయాలని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని బీసీ కుల సంఘాల ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులు నాయకులు, బీసీ సంఘాల నాయకులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఎంపి డా.కడియం కావ్య ఆర్థిక చేయూత

ప్రభాతవార్త- సుబేదారి:

ఉన్నత విద్యనభ్యసించడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేద విద్యార్థినికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా.కడియం కావ్య అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందజేసి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. ధర్మసాగర్ మండలం దేవునూరుకు చెందిన పొడిశెట్టి ప్రతాప్‌కుమార్తె పల్లవికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అయితే కాలేజీ ఫీజు కట్టలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని వెంటనే స్పందించాలని వరంగల్ ఎంపి డా.కడియం కావ్య సదరు విద్యార్థినికి హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని కాలేజీ ఫీజు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి.డా.కడియం కావ్య మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, పేదలకు వైద్యం చేయాలని విద్యార్థికి ఎంపి సూచించారు. విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన ఎంపికి కుటుంబ సభ్యులు, నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మాదిగల ధర్మయుద్ధ మహాసభకు తరలిన నాయకులు

పర్వతగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



వరంగల్‌లో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహాసభ వరంగల్ జిల్లా పర్వతగిర మండల కేంద్రం నుంచి మాదిగలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా శ్రీనివాస్, జిల్లా ధర్మయ్య, బోట్ల మధు, చిన్నపెల్లి దేవేందర్, బోట్ల వెంకటేశ్వర్లు, ఆర్షం దుర్గస్వామి, అలవాల యాకూబ్ పాల్గొన్నారు.

# మనువాద ఫ్యూడల్ విధానానికి ప్రత్యామ్నాయమే అంబేద్కరిజం

ప్రజల సంక్షేమం విస్మరించిన
బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు
ఎంసీపిఐ యు రాష్ట్ర నాయకులు గోనె కుమార స్వామి
ఎంసీపిఐయు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య



**ములుగు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మనువాద ఫ్యూడల్ పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నాయం మార్క్సిజం, అంబేద్కరిజం పరిష్కారం అని ఎంసిపిఐయు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమార స్వామి అన్నారు. ములుగు పట్టణంలో కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే 16వ వర్ధంతి సందర్భంగా జంగిలి సుధాకర్ అధ్యక్షతన శనివారం సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎంసిఐయు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమార స్వామి హాజరైనారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై మాట్లాడారు. భారతదేశంలో మనువాదం కార్పొరేట్ పెట్టుబడ దారులతో దేశ ప్రజలకు రాజ్యాంగానికి ముప్పు ఉన్నదని అన్నారు. 77 సంవత్సరాల స్వాతంత్ర్యంలో స్వతంత్ర భారతదేశంలో ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, ఆత్మహత్యలు, అత్యాచారాలు, హింసతో పాటు కుల మత భేదాలు, ప్రాంతీయ తత్వాలను పాలక వర్గాలు అనైతిక రాజకీయ విధానాలతో పెంచి పోషిస్తున్నారని తెలిపారు. సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుధీర్గ కాలంగా పాలించి ఆర్థిక దోపిడితో పాటు కులమత తత్వాలను పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో మూడోసారి కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి కూడా తన మత బ. ా వ జ ా ల ా న్ని పెంపొందించుకుంటూ మైనార్టీ మతాలపై దళిత గిరిజన అట్టడుగు వర్గాలపై మనువాద పాలన పేరుతో దాడులను కోరుకుంటూ వస్తుందని ఆయన తెలిపారు. గత పాలక వర్గాల మాదిరిగానే కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు దేశ సంపదను అధాని, అంబానీలకు కట్టుబెడుతూ తన మతోన్మాద పెట్టుబడి దారి ఆర్థిక విధానాలను ప్రశ్నించిన వారిపై ఆసిజంతో దురాంకాం పూరితమైన ఉన్మాద చర్యలను కోరుకుంటుందని అన్నారు. ఎన్నికల కమీషన్ న్యాయవ్యవస్థను ఈడీ, సిబిఐ లాంటి స్వతంత్ర వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని దేశ రాజకీయ వ్యవస్థలను కలుషితం చేస్తుందని ఆయన విమర్శించారు. ఒకే భాష, ఒకే మతం, ఒకే దేశం అంటూ ఒకే ఎన్నిక పేరుతో జమిలి ఎన్నికల విధానానికి ఒడిగట్టి ప్రజాస్వామ్యం విలువలను రాజ్యాంగ విలువలను సమాధి చేస్తుందని తెలిపారు. అనేక ఆంక్షల నేపథ్యంలో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత టిఆర్ఎస్ న ప్రస్తుత కాంగ్రెస్ కూడా రాష్ట్ర అభివృద్ధి పేరుతో కేంద్రంలోని బిజెపి చేసిన తప్పుడు చట్టాలను ప్రజా వ్యతిరేక విధానాలను బలపరుస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న మనువాద పాసిస్టు విధానాలకు సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ పెట్టుబడి విధానాలను కొనసాగిస్తు దోపిడి పాలక వర్గం పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గం ఐక్య పోరాటాలు బలోపేతానికి మార్క్సిజమే మార్గంగా తరతరాలుగా అసమానతలతో అణిగి మణిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశంగా రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని కాంకిస్తూ అమరజీవి ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంసీపిఐయు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జింగిలి సుధాకర్, సంఘని రాజన్న, మాదాసు ఆదిరెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, ముక్కాల మల్లయ్య, రాస రాజన్న, బొమ్మిడి రాజమౌళి, కామ రవి, మామిడిశెట్టి చిన్న మల్లయ్య, మధ్యవేగిన కొమురయ్య తదితర కామ్రేడ్స్ పాల్గొన్నారు.

## వాజేడు వెంకటాపురం మండలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలి

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం), ప్రభాతవార్త :** శనివారం గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో పేర్కొంటూ ఏజెన్సీ మండలాలైన వాజేడు, వెంకటాపురం మండలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీ మండలాలను ముక్కలు చెక్కలుగా విభజించి పాలించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి డివిజన్ పరిధిలో ఉన్న వాజేడు, వెంకటాపురం మండలాలను ములుగు జిల్లాలో ఎలా విలీనం చేశారని , ఈ రెండు మండలాలను ఆదివాసులు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేకు ఓట్లు వేస్తున్నారు. కానీ ఈ రెండు మండలాలు ములుగు జిల్లాలో ఎలా కలుపుతారని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆదివాసీ చట్టాలను భూస్థాపితం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు, వెంకటాపుంర మండలాల ఆదివాసీ భూ సమస్యలపై ఏటురు నాగారం ఐటీడీఏకు వెళ్తే భద్రాచలం ఐటిడిఏకు వెళ్లండి అని చెబుతున్నారని, ఈ రెండు మండలాల ఆదివాసీల పరిస్థితి ఏమిటో భద్రాచలం ఎమ్మెల్యే ఆదివాసులకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన మీడియా ముఖంగా కోరారు. వాజేడు వెంకటాపురం మండలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలని త్వరలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

చిట్యాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం హరీష్‌లతో కలిసి స్థానిక కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఇప్పటి వరకు 325 సెంటర్‌లకు గాను కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. సన్న రకాల కొనుగోలు కోసం ప్రత్యేకంగా 80 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు 200400 వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్దిదారులు 15 మందికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం శనివారం నార్కట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అన్ని విధాలుగా అండగా ఉండే ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహశిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, చిరుమర్తి యాదయ్య, సాగర్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, శశిధర్ రెడ్డి, దోసపాటి కోటేశ్వర్, వివిధ గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన పకల రవీందర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతతో మృతి చెందాడు. రవీందర్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని గండేపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, రూ. 2000 నగదును శనివారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండేపల్లి నర్సయ్య, కమిటీ సభ్యులు సత్యం, శ్రీనివాస్, గంప కిరణ్, లక్కీ సాగర్, సమ్మయ్య, కుమ్మరి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో నల్లగొండను జయప్రదం చేయండి - ఎంఆర్‌పిఎస్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 29న మాదిగల ధర్మ యుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని ఐటి టవర్ ఎదురుగా జెఎస్ఎమ్ గార్డెన్‌లో జరుగనుందని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ మహాసభకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నారని అన్నారు. సుప్రాంకోర్టు తీర్పును అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు చేపడుతూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగ నోటి కాడి ముద్దను లాగేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ అమలు సాధన కొరకు జరుగబోయే భవిష్యత్ కార్యాచరణలో మాదగలు భాగస్వాములు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేత



**కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం నుండి తుంగతుర్తి వరకు బిటి రోడ్ వేయించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను గ్రామ ప్రజలు కోరారు. అట్టి రోడ్ వెయ్యటం వలన మూడు గ్రామాల రైతులకు సామాన్య ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటిగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగళి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకుందాం

ఆలేరు ప్రభాతవార్త:
వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ అన్నారు. శనివారం ఆలేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలు పింగళి శ్రీపాల్ రెడ్డి మద్దతుగా ఉపాధ్యాయుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఫైవ్ డిఏలను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్, ప్రధాన కార్యదర్శి నారెడ్డి



దశమంత రెడ్డి, అసోసియేటర్ అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు మద్దూరి కాంతారావు, భాస్కర్; పూల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గ్రామ కమిటీలు రాజకీయ జోక్యం లేకుండా వేయాలి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:
ఇందిరమ్మ గ్రామ కమిటీలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా వేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మాసానిపల్లి గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం వేసే గ్రామ కమిటీల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ అందే విధంగా పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా సొంత ఇండ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్లు మంజూరు చెయ్యాలని అన్నారు. రాజకీయ జోక్యం వల్ల అర్హులైన వారు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని పేదలందరికీ ఇండ్లను మంజూరు చెయ్యాలని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న



సమయంలో గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా, యువజన సంఘాలను భాగస్వామ్యం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బత్తిని బిక్షం, మెండెగుజ్జుల సోమయ్య, కన్నబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

## -రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
అమరవీరుల వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వారు నిర్వహించిన ఆన్లైన్ వ్యాసరచన పోటీలలో వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ పాలిటెక్నిక్ విద్యార్థులకు శనివారం విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నా పాత్ర అనే శీర్షికలపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ వారణాశి సంతోష్ కుమార్ విద్యార్థులకు ప్రేరణ కలిగించి వ్యాసరచన పోటీలను పర్యవేక్షించారు. అనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలకు మా కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి



తీయడానికి ఇలాంటి వ్యాసరచన పోటీలు బాగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకట రెడ్డి, వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఇంచార్జ్ రామకృష్ణ, అకాడమిక్ ఇంచార్జ్ సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

గుండాల ప్రభాతవార్త:
ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. మండలంలోని నూనెగూడెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 250 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ గన్న మాధవరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, గోపాలమిత్రులు గోవిందు, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ నూతన అధ్యక్షులుగా కలకొండ బాబు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
పోచంపల్లి మండల గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ నూతన కమిటీని సిఐటియు మహిళా కన్వీనర్ పుట్ట యాదమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బిక్షం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎండి సలీం, అధ్యక్షులుగా కలకొండ బాబు, ఉపాధ్యక్షులుగా పాపాక స్వామి, సిరిపంగి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు ఉపేందర్, కోశాధికారిగా కలకొండ లింగస్వామి, సహాయ కార్యదర్శులుగా శేఖర్, మహంకాళి శారద, బలరాం, మహిళా కన్వీనర్‌గా కోట జయమ్మ, సబ్బు అరుణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# సభ్యత్వ నమోదులో ప్రత్యేకతగా నిలవనున్న రాజాపేట

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



బీజేపీ సభ్యత్వ నమోదులో రాజాపేట మండలం పదివేల లక్ష్యాన్ని త్వరలో చేరుకొని నియోజకవర్గంలో ఇతర మండలాలలో ప్రత్యేకంగా నిలవనుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం అన్నారు. శనివారం పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని అనంతరం రాజాపేట మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజాపేట మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 40 బూతులలో 13 శక్తి కేంద్రాలలో సభ్యత్వ నమోదుకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన ఉందన్నారు. ఇప్పటి వరకు 32 బూతులలో సభ్యత్వ నమోదుకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన ఉందన్నారు. ఇప్పటి వరకు 32 బూతులలో సభ్యత్వ నమోదు టార్గెట్ పూర్తయిందని, మరో మూడు రోజులలో మిగిలిన బూతులలో సభ్యత్వ నమోదు పూర్తి కానుందని అన్నారు. బీజేపీ రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజాపేట ఇంచార్జ్ దాచేపల్లి శ్రీనివాసులు, రేణిగుంట మాజీ ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు డిపాజిట్ చేసి అందజేత

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రాజాపేటకు చెందిన జడల శేఖర్‌గౌడ్ ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి మనో ధైర్యం అందిస్తూ స్నేహితులు కుటుంబాన్ని పరామర్శించారు. జడల శేఖర్‌గౌడ్ స్నేహితులు కలిసి లక్ష రూపాయలను అతని కుమారుడు లోకేష్ గౌడ్ పేరున పోస్ట్ ఆఫీసు ఖాతాలో డిపాజిట్ చేసి అట్టి పుస్తకాన్ని అతని భార్య గీతకు అందజేశారు. శేఖర్‌గౌడ్ కుమారుడు లోకేష్ చదువుల కోసం తమ వంతుగా ఎప్పటికప్పుడు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. శేఖర్‌గౌడ్ మరణాన్ని తాము జీర్ణించుకోవడం లేదని, అతని కుటుంబానికి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని, ఆనందంలోనే కాకుండా ఆపదలో కూడా తాము వెన్నంటి ఉంటామని జడల శేఖర్ స్నేహితులు అన్నారు.

# రాష్ట్రంలో మెడికల్ మాఫియా నడుస్తుంది

## -పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రైవేట్ హాస్పిటల్‌లలో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైద్య రంగాన్ని గాలికి వదిలేసిందని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. శుక్రవారం రాజాపేటలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్‌లలో మెడికల్ మాఫియా విపరీతంగా నడుస్తుందని, ప్రైవేట్ హాస్పిటల్స్ ఆదీనంలోనే మెడికల్ మాఫియా భారీ ఎత్తున జరుగుతుందన్నారు. టెస్టుల పేరుతో 5 నుంచి 10 వేలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైనన వైద్య సదుపాయం కల్పించకపోవడం వల్లనే పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్తున్నారన్నారు.

## మార్కెట్‌లో రూ.10 నోట్ల పరేషాన్

పరకాల,(ప్రభాతవార్త):

మార్కెట్‌లో రూ.10 నోటు కనిపించడం లేదు.దీంతో ఇటు ప్రజలు అటు వ్యాపారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.వ్యాపారులకు రూ.10 నోట్ల సమస్యగా మారింది.ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కడ చూసిన 20 రూ.నోటు దర్శనమిస్తుంది.20 రూ.నోటు ఇచ్చిన వ్యక్తికి 10 రూ. సామాను తీసుకున్న యెడల పది రూపాయలు ఇచ్చే పరిస్థితి లేదు.మార్కెట్‌లో 10 రూ.నోటుతో పాటు 50 రూ.నోట్లు కూడా మార్కెట్‌లో సరిపోయేంత లేకపోవడం చిరు వ్యాపారులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

**పది రూపాయల నాణేలు చెల్లవంటూ వదంతులు**

పది రూపాయల నాణేలు చెల్లవంటూ వదంతులు వ్యాపించాయి. దుకాణాలు,చిల్లర వ్యాపారాలు కూరగాయల వ్యాపారులు పది రూపాయల నాణేం తీసుకోవడానికి జంకుతున్నారు.అతి తక్కువ మంది పది రూపాయల నాణేలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం మార్కెట్‌లో పది రూపాయల నోట్లు అనుకున్నంత చెలామణిలో లేవు.దాంతో వ్యాపారులు కష్టమర్లకు పాత బద్ద,కొంచెం చిరిగిన పది రూపాయల నోట్లు ఇస్తే తీసుకోవడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులను ప్రోత్స హిస్తున్నందున ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు చూపుతున్నారు.అందువల్ల మార్కెట్‌లో పది రూపాయల నోటు చలామణి తగ్గినా డిజిటల్ చెల్లింపులతో కొంత మేర పది రూపాయలు చెలామణి లేని లోటును డిజిటల్ చెల్లింపుల ద్వారా కొంత మేరకు అధిగమిస్తున్నామని వ్యాపారులు అంటున్నారు.క్రమంగా డిజిటల్ పేమెంట్లను ప్రోత్స హించడానికి క్రమేనా నోట్ల ముద్రణ తగ్గిస్తున్నారనే ప్రచారాలు వినిపిస్తున్నాయి.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

### -హనుమకొండ జిల్లా డీఆర్వో వై.వి.గణేష్

ప్రభాతవార్త- సుబేదారి:

ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హనుమకొండ జిల్లా రెవిన్యూ అధికారి వై.వి.గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో యువత మత్తు పదర్థాల నియమంత్రణపై హనుమకొండ జిల్లా డీఆర్వో వై.వి గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వై.వి.గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదర్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ



అవసరం అని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్లి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాపు, చిన్న చిన్న సిగిరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడంలో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణంలో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతరం నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరికి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్‌ల నిర్మాణం జరగాలని, వాటి ద్వారా మత్తు పదర్థా వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డిసిపి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మురం చేసి, ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల చుట్టు పక్కల ఆవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్‌షాపు, సిగిరెట్ విక్రయ దుకాణాలు ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా, కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ సాపు, సిగిరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డాయల్ 100, టోల్ ఫ్రీ 1908కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్, ఏసీపీలు, నార్కోటిక్స్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైయంసిఎ సేవలు అభినందనీయం

### -జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్ వత్సవ్‌టోప్పో

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్26,(ప్రభాతవార్త):

యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్స వ్‌టోప్పో అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో 2023-24విద్యా సంవత్సరంలో 1,2గ్రేడ్‌లు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు వైయంసిఎ ఆధ్వర్యంలో నగదు ప్రోత్స హకాన్ని అందజేశారు. అనంతరం బొడ్డు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొట్టమొదటగా భారతదేశంలోని తమిళనాడులో ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలను స్థాపించి ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసి దేశం తరుపున పాల్గొనుటకు ప్రోత్సహి ంచిందన్నారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ హెచ్.ఎం సంజీవ, అనుదీప్, శశికర్, శకుంతల, సతీష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ పోటీలు

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,అక్టోబర్26,(ప్రభాతవార్త):

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా శనివారం మహబూబాబాద్ శివారు శనిగపురం మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. తొలిరోజు తొర్రూరు సబ్‌డివిజన్ పోలీస్ టిం, పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ఏ.ఆర్ టీం మద్య పోటీ జరిగిందన్నారు. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న తొర్రూరు టీం 10ఓవర్లకు 65పరుగులు తీయగా, ఏ.ఆర్ టీం 68పరుగులు తీసి విజయం సాదించిందన్నారు. నేడు ఉదయం మిగిలిన జట్ల మద్య క్రికెట్ పోటీలు ఉంటాయని గెలిచిన వారు ఫైనల్‌కు వెళ్తాయన్నారు.



## తెలంగాణ చాప్టర్ ఆఫ్ అబస్టేట్రిక్స్ గైనకాలజీ 7వ వార్షిక రాష్ట్ర సదస్సు

### - పాల్గొన్న ఎంపి.డా.కడియం కావ్య

ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్ వేదికగా మడికొండలోని రెడ్డి, కన్వేన్షన్‌లో జరిగిన అబస్టేటిక్స్, గైనకాలజీ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక రాష్ట్ర సదస్సులో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు 8వేల మంది గైనకాలజిస్టులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ప్రధానంగా గైనకాలజిస్టులు, మహిళలు కాబట్టి మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలకు వివిధ దశలలో వచ్చే అనారోగ్య సమస్యలను వారికి అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయోవృద్దులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రక్తహీనత పౌష్టికర ఆహారలోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని అన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వాటి సమస్యలతో సతమతమౌతున్నారని కావున మానసిక సమస్యలు మెంటల్ హెల్త్‌పై కూడా దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి రిసెర్చ్, పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్స లు వ్యాదులపై పరిశోధనలు జరిపే విధంగా కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని హామి ఇచ్చారు. మహిళా సాధికారత అంటే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా కూడా బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు.ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా.కర్ణాకర్‌రెడ్డి, డా.శాంతకుమారి, డా.జామునదేవి, డా.నరసింహారెడ్డి, డా.సంధ్యారాణి, డా.మధు, చంద్ర, ఇతర గైనకాలజిస్టులు పాల్గొన్నారు.




## ప్రతీ ఒక్కరికి క్రీడలు అవసరం

### -నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్

ప్రభాతవార్త- సుబేదారి:

ప్రస్తుత సమాజంలో క్రీడలు ప్రతి ఒక్కరికి అవసరమని ప్రతిష్టాత్మకమైన నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డా.రవికుమార్ అన్నారు. శనివారం జెఎన్‌ఎస్ స్టేడియంలో జరుగుతున్న అండర్- 19 పోటీలకు హనుమకొండ డివైఎస్‌వో గుగులోతు అశోక్‌కుమార్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు. ప్రస్తుత ఒత్తిడి ప్రపంచంలో ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలని సూచించారు. ముఖ్యంగా జూనియర్ కళాశాల క్రీడాకారులు క్రీడలపై ఎక్కువ దృష్టి సారించాలని తెలిపారు. ఈ ఏజ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఎదగడానికి మంచి అవకాశమని, ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఎదిగిన క్రీడాకారులు ఈ వయసు నుంచే కష్టపడి పైకి వచ్చారని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున అండర్ 19 పోటీలను నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్‌కుమార్‌ను అభినందించారు. హనుమకొండ డివైఎస్‌వో, పోటీల నిర్వాహకులు గుగులోతు అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 29 వరకు ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇప్పటివరకు 24 క్రీడాంశాల్లో పోటీలకు దాదాపు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా డా.రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా క్రీడాకారుల మధ్యలో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిట్ ఫిజికల్ డైరెక్టర్ డా.హరి, రమణ, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సృజన్‌కుమార్, రవికుమార్, శ్యాంప్రసాద్, ప్రభాకర్‌గౌడ్, కృష్ణారెడ్డి, వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, కోచులు పాల్గొన్నారు.

# డివిజన్లలో నెలకొన్న సమస్యలపై సమీక్ష

### పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

బల్దియా పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల రైతు వేదిక భవనం, 16వ డివిజన్ కీర్తి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం పురోగతిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శానిటేషన్ నీటి సరఫరా, వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వైద్యసేవల, గుడుంబా, గుంజాయి నిర్మూలన, తదితర సమస్యల పురోగతి గురించి మేయర్, ఎమ్మెల్యే సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీన్ చంద్ర, సిఎం రాడేకర్, హెచ్ఓ రమేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంహెచ్ఓ డా.రాజేష్, తహసీల్దార్ రియాజ్, ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ దళితుల పట్ల వివక్షత

### చట్టాలను పకడ్బందీగా అమలు పర్చడంలో అధికార యంత్రాంగం విఫలం

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

*ఐనవోలు,అక్టోబర్26,ప్రభాతవార్త*

ఆధునిక యుగంలో నేటికీ దళితులపై వివక్షతతో పాటు మహిళలపై అత్యాచారాలు,దాడులు కులం పేరుతో దూషిస్తున్నారని అట్టి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు వెంటనే నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో కెవిపిఎస్ మండల కమిటి సమావేశం మండల కార్యదర్శి గబ్బెట రామ్‌కుమార్,సింగారం దాసు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ హాజరై మాట్లాడారు.దళితులపై ఏదో చోట వివక్షత చూపుతూ అవమానిస్తున్నారని మండిపడ్డారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు,దాడులు కులం పేరుతో దూషించడం,ప్రేమ వివాహాలు వల్ల హత్యలు చేయడం వంటివి ఎక్కువగా పెరిగిపోతున్నాయన్నారు.బాధితులు చట్టపరంగా వెళ్లిన నిందితులు రాజకీయ పలుకుబడి ఆర్థికబలంతో ఏదో రకంగా తప్పించుకోవడంతో దళితులు మానసిక క్షోబను అనుభవిస్తున్నారని వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్భయ,దిశ చట్టాలు తీసుకొచ్చిన ఇప్పటికీ సుమారు రెండు లక్షలపైగా ఎఫ్ఐఆర్ నమోదైన కేసులు పరిష్కారం కాక అలానే ఉన్నాయన్నారు.చట్టాలను పకడ్బందీగా అమలు పర్చి బాధితులకు న్యాయం చేయడంలో అధికార యంత్రాంగం విఫలమౌతుందన్నారు.అర్హులైన దళితులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.ఇందిరమ్మ కమిటీల్లో మెజార్టీ దళితులను నియమించాలని అప్పుడే దళితులకు న్యాయం జరుగుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.75 సంవత్సరాల స్వాతంత్ర చరిత్రలో మనిషిని సాటి మనిషిగా చూడలేని పరిస్థితిల్లో దళితులు ఉన్నారన్నారు.ఆర్థికంగా విద్య,వైద్యకి దూరమై అనేక రకాల ఆర్థిక ఇబ్బందులతో ఉపాధి అవకాశలు లేక దున్నుకోవడానికి భూమి లేక రోజువారి కూలీలుగా దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారన్నారు.పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల కాలనీలు,వారి అభివృద్ధిని మర్చిపోతున్నారని ఆయన విమర్శించారు.దళితులపై జరుగుతున్న దాడులను ఆరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కమిటీ సభ్యుడు శీలం శ్రీను,సింగారపు నాగరాజు,బండారి శరత్,భరత్,గాదె కుమార్,కొత్తూరి దేవనాధం,కొండేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# మూడు సంవత్సరాలైన పూర్తి కాని బీటి రోడ్డు పనులు

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామం నుండి గోపాల్‌పూర్ గ్రామం వరకు వెళ్లేందుకు గత మూడు సంవత్సరాల క్రితం బీటి రోడ్డు ప్రారంభించారు.ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడంతో ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.మూడు సంవత్సరాల నుండి పనులు చేస్తూనే ఉన్నారు కాని పూర్తి కాకపోవడం పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి.సదరు కాంట్రాకర్ నిర్లక్ష్యం మూలానే పనులు ఆలస్యం అవుతున్నాయని పలు ఆరోపణలు వినపడుతున్నాయి.సుమారు 2 కోట్లన్నర పైన రూపాయలతో బీటి రోడ్డు ప్రారంభించారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలానా రైతులు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.కంకర పోసి వదిలేయడంతో ఎద్దుల బండ్లు వెళ్లాలంటే నానా అవస్తలు పడుతున్నారు.ఎద్దుల కాళ్ల డెక్కలకు గాయలవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.వాహనదారులు కంకర రోడ్డులో వెళ్లేటపుడు అందులో పడిపోవడంతో రోజూ ప్రమాదాలు సంబవిస్తున్నాయని,అంతే కాకుండా వాహనాలు కూడా పాడవతున్నాయని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆ దారిన వెళ్లాలంటేనే రైతులు,వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నామని త్వరగా పనులు పూర్తయ్యేలా సంబందిత అధికారులు,ప్రజాప్రతినిదులు చర్యలే చేపట్టాలని పలువురు కోరుతున్నారు.





**అధికారులు పట్టించుకోవాలి - మేకమల్ల వెంకటేష్,ముస్త్యాలపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు**

మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ బీటి రోడ్డు పూర్తి కాకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యమేనని ముస్త్యాలపల్లి బీఆర్ఎస్ గ్రామ కమటి అద్యక్షుడు మేకమల్ల వెంకటేష్ ఆరోపించారు.ఆ దారి గుండా వెళ్లాలంటేనే నరకయాతన కనపడుతుందని అన్నారు.మూడు సంవత్సరాలుగా పనులను నెమ్మదిగా చేస్తున్నారని కంకర పోసి వదిలేయడంతో కంకరలో వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు,ప్రజాప్రతినిదులు పట్టించుకొని కాంట్రాక్టర్‌చే పనులు ప్రారంభించేలా చేసి త్వరగా బీటి రోడ్డు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.






## బల్దియా అడిషనల్ కమిషనర్ బదిలీ

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

బల్దియా అడిషన్ కమిషనర్ రాజేందర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా చేసిన బల్దియా అదనపు కమిషనర్‌గా జోనాను నియమిస్తూ ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.

## నరకాసుర వధ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

ఈ నెల 30న ఉర్సుగుట్ట వద్ద నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు రావాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవ కమిటీ కన్వీనర్ పల్ల రవి



ఆధ్వర్యంలో నరకాసుర వధ గోడ పత్రికను మంత్రి కొండా సురేఖ హన్మకొండ రామ్ నగర్‌లోని మంత్రి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురాణంలో జరిగిన సంఘటనలు నేటి తరానికి తెలియజేయడానికి ఇటువంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పురాణాల ఆధారంగా చెడుపై మంచి చేసే యుద్ధాన్ని నరకాసుక వధగా మంత్రి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుమాధవ్, నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ దూడకొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, తౌటం నరసింహ తదితరులు ఉన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు పత్రాల అందజేత

### అర్హులైనవారు విధిగా ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలి

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:*

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ పరిధిలోని ఉన్నత పాఠశాలలు మరియు ఆపై విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరూ విధిగా ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య అన్నారు. ఏటూర్‌నాగారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల మరియు జిల్లా ఉన్నత పాఠశాల ఏటూర్‌నాగారం, రామన్నగూడెం పాఠశాలో ఎమ్మెల్సీ నమోదు ఫారాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ నవంబర్ 1వ 2018 తేదీ నుండి అక్టోబర్ 31, 2024 వరకు ఈ 6 సంవత్సరాల కాలంలో ఏదైనా మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో మరియు ఆ పై స్థానాల్లో పని చేసిన ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ మండల అధ్యక్షుడు పత్రి కిరణ్, ఉపాధ్యాయులు పోడెం ప్రసాద్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తరిగొప్పుల, అక్టోబరు 26 ప్రభాతవార్త :



రైతులు తాము పండించిన వరిధాన్యానికి ప్రభుత్వం అందించే సరైన మద్దతు ధర పొందాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత-వెంకన్న, ఉమ్మడి నర్మెట పాక్స్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఐకేపీ, పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వడ్లలోని తేమశాతం 17శాతం కన్నా ఎక్కువ రాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, అలాగే ఈ వానాకాలం సీజన్ నుంచి రైతులు పండించే సన్నవడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రతీ క్వింటాల్‌కు అందిస్తుందని, వడ్లు విక్రయించిన మూడురోజుల్లోనే రైతు తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి, జనగామ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగం నరసింహారెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ కామెడి జీవన్, వివిధ శాఖల అధికారులు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యువత రక్తదానం చేయడంలో ముందుండాలి

రఘునాథపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త :



యువత రక్తదానం చేయడంలో ముందుండాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడబెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నేడు (ఆదివారం) పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. యువకులు పెద్దఎత్తున తరలిరావాలని సీఐ పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

బచ్చన్నపేట, అక్టోబరు 26 ప్రభాతవార్త :



జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ బచ్చన్నపేట మండలంలోని వడ్లకొనుగోలు కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఇటిక్యాలపల్లి, రామచంద్రాపూర్, కొన్నె, పడమటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, ఆలీంపూర్ వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సెంటర్ ఇన్‌చార్జిలకు కొనుగోళ్లు త్వరగా ప్రారంభించాలని తెలిపారన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని సెంటర్ ఇన్‌చార్జిలకు తెలియచేయడం జరిగిందని, టార్పాలిన్లను, ప్యాడి క్లీనర్‌లు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు అసౌకర్యం కలగకుండా అన్నివసతులు కల్పించాలని సెంట్రీ ఇన్‌చార్జిలకు సూచించడం జరిగిందన్నారు.

## నేడు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

చిల్పూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త :



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేడు (ఆదివారం) స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలోని మా గార్డెన్‌లో నిర్వహించే రక్తదాన శిబిరం ఉదయం 9గంటలకు జరుగుతుందని, చిల్పూరు మండలంలోని యువత అధికసంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని చిల్పూరు ఎస్ఐ సిరిపురం నవీన్ తెలియచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ రక్తదానం అనేది ఇంకో వ్యక్తికి ప్రాణం చేసినట్లు తెలిపారు. రక్తం ఇవ్వడం వల్ల చురుకుగా ఉంటారని తెలియచేశారు. ఒకసారి రక్తం ఇచ్చినవారు మరల 90రోజుల దాటిన తరువాత కూడా ఇవ్వచ్చని సూచించారు.

## ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు

అశ్వాపురం,అక్టోబర్26,ప్రభాతవార్త.




ది గాడ్ థెరిస్సా మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహనా సదసునస నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హెచ్ఐవి బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు వివరించారు. కలుషిత రక్త మార్పిడి, పచ్చబొట్టు, కలుషిత సిరంజీల వాడకం, అలైంగిక సంబంధాల ద్వారా ఎయిడ్స్ సోకుతుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంచుకొని ప్రజలు అప్రమత్తంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒఆర్‌డబ్ల్యులు కాపుల సుజాత, జయలక్ష్మి, ఉషారాణి, స్వర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

అశ్వాపురం,అక్టోబర్26,ప్రభాతవార్త.



మణుగూరులో నేడు(ఆదివారం సాయంత్రం)రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించే సంఘ్ పథ సంచలన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంఘటన ద్వారా సమాజ చైతన్యం, దేశ సేవ, భరతమాత సేవ కొరకు ఈ దేశ వాసులను తయారుచేస్తున్న ఆర్ఎస్ఎస్ స్థాపించి 99సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖండ్ స్థాయి పథ సంచలన్ మరియు దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మణుగూరులోని స్నేహ గార్డెన్ వద్దనుండి ప్రారాంభమవుతుందని మండలవాసులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మునగ సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తాం

### ఎంపిడిఓ రామకృష్ణ

పినపాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ ప్రదేశాల్లో మునగ, ఉసిరి, మారేడు, మేడి, అల్లనేరేడు మొక్కలు నాటాలని ఎంపిడిఓ రామకృష్ణ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం మండల పరిధిలోని జానంపేట, మల్లారం, సింగిరెడ్డిపల్లి, పినపాక, గ్రామ పంచాయతీల పరిధిలో ఎంపిఓ వెంకటేశ్వరరావుతో కలిసి రైతులతో మునగ సాగుపై అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. మునగ మొక్క భూమికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని, నీటిని పరిశుభ్రం చేస్తుందన్నారు. అడవులు అంతరించిపోకుండా కాపాడి భూసారాన్ని పెంచడమే కాక పోషకాహార సమస్యను పోగొడుతుందన్నారు. రైతులకు మంచి ఆదాయ వనరుగా ఉండి మునగ వల్ల ఆహార, ఆరోగ్య భద్రత కలుగుతుందన్నారు. క్యాన్సర్ రాకుండా మునగ కాపాడడమే కాక జీర్ణకోశ సంబంధ వ్యాధుల నుంచి రక్షిస్తుందన్నారు. రైతులు మునగసాగు చేస్తే ప్రభుత్వం తరుపు నుంచి ప్రోత్సహకాలు అందిస్తామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.




# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## నేడు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి రాక

**కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**మాజీ మంత్రి వెంకట్‌రెడ్డికి నివాళులర్పించేందుకు ఏర్పాట్లు**

**ఘన స్వాగతం పలకనున్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు**

కామేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్, ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం స్వగ్రామమైన కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి రానున్నారు .కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి క్రాస్ రోడ్‌లో దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహానికి గోపాల్‌రెడ్డి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొంటారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం తెలిపారు. లింగాల క్రాస్ రోడ్డు నుండి పాత లింగాలలోని వారి నివాసగృహం వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని గ్రామ శాఖలు ఘనంగా గోపాల్‌రెడ్డికి సన్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, గ్రామ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, రామ్‌రెడ్డి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 5గురు ట్రాన్స్‌జెండర్స్ పై కేసు నమోదు

నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామం నందు శనివారం ఘర్షణతో గొడవకు పాల్పడిన రెండు వర్గాలకు చెందిన 5గురు ట్రాన్స్‌జెండర్స్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారు. గ్రామం లోని కూసుమంచి రోడ్‌లో గల షాపుల వద్ద ఖమ్మం నుంచి వచ్చిన ట్రాన్స్‌జెండర్స్ డబ్బులు వసూలు చేస్తుండగా ఈ విషయం తెలుసుకున్న స్దానికంగా ఉన్న ట్రాన్స్‌జెండర్స్ అడ్డుకుని ఘర్షణతో గొడవ పడ్డారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు 5గురు ట్రాన్స్‌జెండర్స్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి మండల తహసీల్దార్ ముందు హాజరు పర్చి బైండవర్ చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ తెలిపారు.

## శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను కలిసిన గోపాల్‌రెడ్డి

కామేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా నియమితులైన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినంద లను తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డిని వారు కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులు మంచి భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలి

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*




విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు పరిచయ కార్యక్రమంతో పాటు స్వాగత కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని నియోజకవర్గం పేరును, కళాశాలను రాష్ట్రస్థాయిలో నిలపాలని కోరారు. 20లక్షల రూపాయలతో నూతన క్లాసుల నిర్మాణం జరిగిందని, విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి అంశాలలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహాయసకారాలు అందించుతానని, కళాశాలలో కంప్యూటర్స్, స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు బాలికల వసతి గృహ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఐదు కస్తూరిబా స్కూలు రెండు మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అనంతరం డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రచించిన ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. దాంతో పాటు వరంగల్‌లోని కిట్స్ కళాశాలలో, ఆన్‌లైన్లో ఏర్పాటు చేసిన క్విజ్ లిటరేచర్ కాంపిటిషన్లో ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థినులకు ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.మల్లం నవీన్ మాట్లాడుతూ కళాశాల సాధించినా విజయాలను పేర్కొంటూ కళాశాలలో ఉన్న వసతులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని మరింత ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్లు ఒర్సు అంజలి, బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌తో పాటు మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఒర్సు అంజలి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయ్, అధ్యాపక బృందం డా.బి. సత్యా నారాయణ, డా.కే.సత్యనారాయణ, డాక్టర్ ఎం సోమయ్య, ఎస్ కమలాకర్, ఎంఎంకే రహీముద్దీన్, డా భద్రు, రాంబాబు, డా.పూర్ణచందర్, రజిత, రుద్రాణి, సంధ్య, అనిత, గ్లోరి, మాధవి, భార్గవి, వీరన్న, రమేష్, రాజీరు, లక్ష్మి, శ్రీనివాస్, నిజాము కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## భగవద్గీత గ్రంధాల పంపిణి

*నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందించిన భగవద్గీత గ్రంధ్యాలను గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గ్రామీణ వైద్యులు, వరంగల్ జిల్లా ఐసిఐ అధ్యక్షులు, ఎల్ఐసి సలహాదారులు డా.బక్కి శంకర్, హనుమాన్ భక్తులు, గురుస్వామి, పెండ్యాల పెరుమాండ్ల స్వామి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు గీతసారమును అనుసరించి మాట్లాడుతూ కర్మయోగము, భక్తి యోగము, జ్ఞానయోగము అనే మూడు జీవన మార్గాలు భగవంతుని తత్వము, ఆత్మ, స్వరూపము, ముఖ్యంశాలని అన్నారు. భగవద్గీత గురించి ఎందరో పండితులు సామున్యులు, ఔత్సాహికులు కూడా అర్ధాలు, అంతరార్ధాలు, సందేహాలు, విశేషాలను వివరించడం జరిగిందని అన్నారు. ఆత్మ నిత్యము సత్యమైనది. చావులేనిది, మృత్యువు వారి శరీరాల నుండి వేరు చేస్తుంది. కానీ ఆత్మ చంపదు, అని గీత సారంశమును తెలియజేశారు. సత్యమైన జ్ఞానము ఆత్మ జ్ఞానమే అని తనను తాను తనలోని అంతరాత్మ గురించి తెలుసుకొని భక్తి, కర్మ, ధాన్య, జ్ఞాన మార్గాలలో భగవంతుని చేరవచ్చునని అన్నారు. హైందవ సంస్కృని కాపాడుకుంటూ విద్యార్థి దశ నుండే భగవంతుని పట్ల జ్ఞాన సంపన్నులు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు పోశెట్టి శ్రీనివాసులు, తండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్**

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయాలని నర్సంపేట గెస్ట్ హౌస్ నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ అనంతరం నర్సంపేట ఆర్డివో ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతిపత్రం అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిన ఇప్పటివరకు విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల స్కాలర్షిప్లు అందకపోవడం చాలా బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నటువంటి ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలను మూసివేసే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో వారు చదువుకు దూరం అయ్యే పరిస్థితి కూడా ఈ రాష్ట్రంలో ఉందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్లు పెంచాలని స్కాలర్షిప్‌లతో సంబందం లేకుండా విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందించే విదంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, నాయకులు చందు, మల్లికార్జున్, కృష్ణ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం గ్రామ కార్యదర్శిగా మధుకర్

*చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ సభ్యులందరూ కలిసి శుక్రవారం జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి నవీన్ల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ఎర్రజెండా అభివృద్ధికై నాపై నమ్మకంతో గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడానికి సిద్దంగా ఉంటానన్నారు.

## సకాలంలో ఇంటి పన్నులు చెల్లించండి

**-పంచాయతీ అభివృద్ధికి పాటుపడండి**

*నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*




పెండింగ్లో ఉన్న ఇంటి పన్నులతో పాటు ప్రస్తుత సంవత్సరపు ఇంటి పన్నులను సకాలంలో గ్రామపంచాయతీకి చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని నల్లబెల్లి పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఓ పక్క ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీకి రావలసిన నిధులు విడుదల కాకపోవడం మరోపక్క ఇంటి పన్ను బకాయి ఉండడం లాంటి సమస్యలతో పంచాయతీకి సంబంధించిన అభివృద్ధి పనులు చేయాలంటే ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నల్లబెల్లి గ్రామ ప్రజలు ఎలాంటి పెండింగ్ లేకుండా గతంలో ఉన్న పెండింగ్ ఇంటి పన్నుతో పాటు ప్రస్తుత సంవత్సరపు ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

## మంచినీటి సహాయకులకు ముగిసిన శిక్షణ

*చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. త్రాగునీటి సరఫరా, పైప్‌లైన్ల లీకేజి వంటి అనేక అంశాలపై ఈ నెల 23 నుంచి 26 వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కొనసాగించారు. చివరి రోజు సింగిల్ ఫేజ్, త్రీఫేజ్ మోటర్లు, ఎలక్ట్రికల్ విద్యుత్ పరికరాల మరమ్మత్తులు నిర్వాహణపై శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం సహాయకులకు ఎంపిడివో శ్రీవాణి చేతుల మీదుగా శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సహాయకులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో ఉపయోగించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటిని అందించడమే లక్ష్యమన్నారు. దీనిపై సహాయకులు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ డీఈ దేవేందర్‌రెడ్డి, ఏఈలు రణదీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## వార్డ్ ఆఫీసర్ జయరామ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నర్సంపేట వార్డ్ ఆఫీసర్స్ నిరసన

*నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



వార్డ్ ఆఫీసర్ జయరామ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నర్సంపేట వార్డ్ ఆఫీసర్స్ నిరసన చేశారు. శుక్రవారం రోజున వనపర్తి జిల్లా కొత్తకొట మున్సిపల్ కార్యాలయం నందు మేనేజర్ సమక్షంలో కొత్తకొండ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త అయిన పొగాకు విశ్వేశ్వర్ అకారణంగా వార్డ్ ఆఫీసర్ అయిన మామిండ్ల జయరాములుని, వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో జయరాములు నిబంధనలకు విరుద్దంగా ఉన్న ఫైలును నేను సంతకం చేయను అని చెప్పడంతో నేను చెప్పిన పని చేయవా అని చైర్ పర్సన్ భర్త అయినా పొగాకు విశ్వేశ్వర్ వార్డు అధికారి జయరాములుని అహంకారపూరిత ధోరణితో సాక్షాత్తు మున్సిపల్ మేనేజర్ సమక్షంలో కొట్టడం జరిగింది. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నర్సంపేట పురపాలక సంఘం కార్యాలయంలోని వార్డు ఆఫీసర్లు అందరు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. అకారణంగా అహంకార పూరిత ధోరణితో మా తోటి వార్డు అధికారిని కొట్టి ఈ సంఘటనకు కారణమైన వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్‌ను చట్టరీత్యా శిక్షించాలని, అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆన్‌డ్యూటీలో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ అండ్ వార్డ్ ఆఫీసర్లు జవహర్, స్రవంతి, పూజారి స్రవంతి, భిక్షపతి, విజయ్ శంకర్, రవీందర్, శ్రీమాత, లావణ్య, మౌనిక, ఫర్జానా, నాగదీప్తి, అలిమ, సూర్యనారాయణ, కావ్య తదితరల వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రూ.24కోట్లతో కోర్టు భవన నిర్మాణాలకు భూమిపూజ





### -నూతన సబ్‌కోర్టు ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు
### - హాజరైన జస్టిస్ శ్రీసుధ,భీమపాకనగేష్,కాజాశరత్
### -యోధులు పుట్టిన ప్రాంతానికి రావడం ఆనందంగా ఉంది : జడ్జి శ్రీసుధ
### -'ఇగో'ను తగ్గించుకుంటే వేలల్లో కేసులు పరిష్కారం :భీమపాక
### - మధిర 'ఆత్మీయత' చిరస్మరణీయం : కాజాశరత్

**మధిర, అక్టోబర్26(ప్రభాతవార్త**

మధిర పట్టణంలో రూ.24కోట్ల అంచనాతో నూతనంగా చేపట్టనున్న కోర్టు భవన నిర్మాణాల పనులకు హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీసుధ, జస్టిస్ భీమపాకనగేష్, కాజాశరత్‌లతో కలిసి శనివారం భూమిపూజలు నిర్వహించారు. మధిరలోని ప్రస్తుత కోర్టు భవన ప్రాంగణంలో నిర్మాణం చేపట్టనున్న ఈభవనాలతో పాటు రికార్డు భద్రపరిచే గదుల నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహాసెంటర్‌లో రిక్రియేషన్‌క్లబ్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటుచేసిన సీనియర్ సివిల్‌జడ్జికోర్టును న్యాయమూర్తులు ప్రారంభించారు. అనంతరం విఆర్ ఫంక్షన్‌హాల్ లో జిల్లా జడ్జి జి.రాజగోపాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జస్టిస్ శ్రీసుధ మాట్లాడుతూ మధిర ప్రాంతం చారిత్రాత్మకమైన ప్రశస్త్యం కలిగి,ఎందరో సమరయోధులకు, మేధావులకు జన్మనిచ్చిన నేలగా, పోరాటాల ప్రాంతంగా ఉన్నదని, ఈప్రాంతానికి రావడం తన అదృష్టమన్నారు. మధిరలో సీనియర్ సివిల్‌జడ్జికోర్టు ఏర్పాటువలన సుధీర్ఘకాలంగా జరుగుతున్న నష్టాన్ని పూడ్చగలిగామన్నారు. కోర్టు భవనాలు,సబ్‌కోర్టు ఏర్పాటు కోసం మధిర బార్ న్యాయవాదులు ప్రత్యేకించి కట్టాపూర్ణచందర్‌రావుతో కలిసి పలుమార్లు తమను కలిసి విన్నవించడం జరిగిందని అన్నారు. వీరి విన్నపాలు, జిల్లా జడ్జి జి.రాజగోపాల్ సిఫార్సులతో హైకోర్టు వారు సబ్‌కోర్టుతో పాటు భవన నిర్మాణాలకు నిధులను కేటాయించారన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈసమస్య పరిష్కారం అయిందని, భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత మీ అందరు ఎప్పటిలాగే నిర్వహించాలని జస్టిస్ శ్రీసుధ కోరారు. అలాగే బార్ అధ్యక్షుడు బోడెడ్లపుల్లారావు కోరిన మేరకు న్యాయశాఖ పరిధిలోని అంశాలపై పరిశీలిస్తామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు,కక్షిదారులకు మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. జస్టిస్ భీమపాకనగేష్ మాట్లాడుతూ మధిరకు రావడం నాస్వంత ఇంటికి వచ్చినట్లు ఉన్నదన్నారు. దేశంలో వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడానికి జడ్జిల నియామకంతో పాటు సిబ్బంది,కోర్టుల ఏర్పాట్లు పూర్తిచేస్తేనే నిర్ణీతకాలంలో సాధ్యమౌతుందన్నారు. అలాగే మనుషుల మధ్య ఆత్మీయానురాగాలు పెంపొందించుకుంటూ 'ఇగో' అనేదాన్ని వదిలేయగలిగితే వేలల్లో కేసులు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. జస్టిస్ కాజాశరత్ మాట్లాడుతూ మధిర ప్రాంతంతో తనకు ఆత్మీయసంబంధం ఉందని,అది తనకు తలతల్లి లలితాంబ ద్వారా వచ్చిందన్నారు. మధిర మండల పరిధిలోని సిరిపురంలో హెచ్ఎంగా తనతల్లి పనిచేసారని, ఆగుర్తింపుతో ఈరోజు పూర్వవిద్యార్థులు నిర్మించిన తరగతిగదులను ప్రారంభించే అవకాశం కలగిందన్నారు. ఈరోజు తనతల్లి వర్ధంతి కావడం,ఆమెను స్మరించుకుంటూ ఆమె శిష్యులు తనతో కార్యక్రమాలను నిర్వహించి సాదర గౌరవం కల్పించడం తనకు చిరస్మరణీ యమైనదన్నారు. చారిత్రాత్మకంగా, రాజకీ యంగా, కళలు, ఉద్యమాలలో పేరున్న మధిర ప్రాంతం ఆత్మీయతకు మారుపేరన్నారు. అనం తరం మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ మూర్తులను దుశ్శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రిన్సిపల్ జూ. సివిల్‌జడ్జి టి.కార్తికెరెడ్డి, సత్తుపల్లి సీనియర్ సివిల్‌జడ్జి మీరా ఖాసీంసాహేబ్, మహిళా న్యాయమూర్తులు మధిర బార్‌అసోసి యేషన్‌కు చెందిన న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నాతల్లిపట్ల పూర్వవిద్యార్థుల అభిమానం ఎనలేనిది

### - మీా ఆత్మీయత చిరస్మరణీయం
### -తరగతిగదుల ప్రారంభోత్సవంలో జడ్జి కాజాశరత్

60ఏళ్ళ క్రితం ఉపాధ్యాయురాలిగా పనిచేసిన తన తల్లి లలితాంబని నేటికి గుర్తుంచుకుని ఆమె తనయునిగా తనను పిలిచి ఆత్మీయంగా గౌరవించడం తనకు తల్లిద్వారా ఆమె శిష్యులనుండి దక్కిన చిరస్మరణీయమైన గౌరవంగా హైకోర్టు న్యాయమూర్తి కాజాశరత్ అన్నారు. శనివారం మధిరలో సబ్‌కోర్టు ప్రారంభం, నూతన భవనాల నిర్మాణానికి భూమిపూజల కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన సిరిపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో బాపూజీహైస్కూల్,జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థులచే నూతనంగా నిర్మించిన తరగతిగదులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనకు పలికిన పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్ఛారణలతో స్వాగతం పలుకగా, విద్యార్ధినీవిద్యార్థులు కోలాటనృత్యాలతో తోడ్కొని వెళ్ళారు. అనంతరం విశ్రాంత ఇంటర్‌బోర్డ్ మెంబర్ కర్నాటిరామ్మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో జడ్జి మాట్లాడుతూ మధిరతోకాని, సిరిపురంతో కాని తనకు ఎటువంటి సంబంధం లేకపోయినా తనను ఆహ్వానించి తన తల్లిజ్ఞాపకాలను స్మరించుకునే విధంగా ఆత్మీయతను తనకు అందించారన్నారు. ఈరోజు



తనతల్లి చనిపోయినరోజని యాదృచ్ఛికంగా ఈమె స్మృతిగా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం దానికి తాను హాజరుకావడం ఆనందంగా గర్వంగా ఉన్నదన్నారు. ప్రస్తుతకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు వివిధ కారణాలతో పిల్లలను పంపని పరిస్థితి కొనసాగుతున్నదని, అయినప్పటికీ గ్రామంలోని విద్యార్థులకోసం ప్రత్యేకంగా స్వంత ఖర్చులతో తరగతిగదులను నిర్మించడం అభినందనీయమన్నారు. అలాగే ఎందరినో ఉన్నత స్థితికి చేర్చిన సిరిపురం జూనియర్‌కళాశాలకు పూర్వవైభవం వచ్చేలా కృషిచేయాలని జడ్జి గ్రామప్రజలను,పూర్వవిద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు శీలంచెన్నారెడ్డి, దుంపావెంకటేశ్వర్‌రెడ్డి, వనమా పిచ్చయ్య, కనకపూడి మనోహర్, కనకపూడి లాలయ్య, కప్పగంతుల పట్టాభిరామయ్య, జర్నలిస్ట్ జివి, చావవేణుబాబు, కూన నరేందర్‌రెడ్డి, సునందరావు, కనకపూడి ప్రభాకర్, భాస్కర్, హెచ్ఎం మురళీమోహన్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సలీం, ఉపాధ్యాయులు, అధ్యాపకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పొందిన అధ్యాపకురాలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ విభాగంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అధ్యాపకురాలు సంకురు శ్రీలత పీహెచ్‌డీ పట్టాను పొందారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు మ్యాథమెటిక్స్ విభాగంలో పరిశోధన చేసినందుకు ఆమెకు ఈ పీహెచ్‌డీ డిగ్రీ అందజేశారు. రేడియేషన్ అబ్జర్వన్ అండ్ కెమికల్ రియాక్షన్ ఇంపాక్ట్ ఆన్, మాగ్నెట్‌తో హైడ్రో డైనమిక్, ఫ్రీ కన్వెన్షన్ ఫ్లవ్‌హౌస్ ఓవర్, ఏ వర్టికల్ సర్ఫేస్ అనే అంశంపై శ్రీలత పరిశోధనలు చేసిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కె.జాన్‌మిల్టన్ తెలిపారు. ఆమె పరిశోధనలకు పర్యవేక్షకులుగా డా.బాలమురుగన్ వ్యవహరించారు. మ్యాథమెటిక్స్ విభాగంలో హెచ్ఓడీగా ఉన్న శ్రీలత పీహెచ్‌డీ పట్టా పొందడంపై పలువురు అధ్యాపకులు సిబ్బంది అభినందనలు తెలిపారు.



## ఆర్జేసి విజయపరంపరను కొనసాగించండి - గుండాల కృష్ణ

### ఘనంగా ఆర్జేసి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



నగరంలోని ట్రంక్‌రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యాసంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ పిలుపునిచ్చారు. కళాశాల డిగ్రీ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే పార్టీ వేడుకలు శనివారం స్థానిక ఎంబిగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహపూరిత వాతావరణంలో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యంతో ప్రారంభించబడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించిందని తెలిపారు. తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులుగా, బ్యాంకర్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ విదేశాల్లో స్థిరపడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మీపతి, ఇంచార్జీ ఆంజనేయులు ఎస్‌బిఐటి కళాశాల అకడమిక్ డైరెక్టర్ ఏ.వి.వి.శివప్రసాద్,అధ్యాపకులు సునంద తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా పంచాయత్ పరిషత్ కో.ఆర్డినేటర్‌గా విజయవర్మ

### -దుమ్ముగూడెం మండల వాసికి దక్కిన అరుదైన అవకాశం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఆలిండియా పంచాయతీ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల కో.ఆర్డినేటర్‌గా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జాతీయ గ్రామీణ స్థితిగతుల అధ్యాయన కమిటీ చైర్మన్‌గా దుమ్ముగూడెం మండలం చెరువల్లి గ్రామానికి చెందిన పాకాలపాటి విజయవర్మను నియమించారు. నియామక పత్రాన్ని సంస్థ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి సుబోధ్‌కాంత్ చేతులమీదుగా శనివారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అందుకున్నారు. మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ అపెక్స్ బాడీగా మహాత్మగాంధీ గ్రామస్వరాజ్య సాధన దిశగా అడుగులు వేస్తున్న అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ గ్రామీణ స్థితిగతులపై అధ్యాయనం చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలలో నెలకొన్ని ఉన్న స్థితిగతులను అధ్యాయనం చేసి ఆ నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయనుంది. ఈ కమిటీకు తెలుగు రాష్ట్రాల తరుపున చెరువల్లి గ్రామానికి చెందిన విజయవర్మ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా విజయవర్మ మాట్లాడుతూ .. 1992లో చట్టంగా వచ్చిన పంచాయతీరాజ్ 73,74వ ఎమెండ్‌మెంట్ నేటికి సంపూర్ణంగా అమలు కాకపోవడం శోచనీయమని ఈ అధ్యాయనం ద్వారా గ్రామీణ స్థితిగతులను లోతుగా అధ్యాయనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్‌చౌహాన్, జనరల్ సెక్రటరి అనిల్‌శర్మ, సెక్రటరి జాన్‌పాల్‌సింగ్, 28 రాష్ట్రాల, 8 కేంద్రాల పాలిత ప్రాంతాల అధ్యక్షులు, కన్వీనర్లు, తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు సీనియర్ పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-జిల్లా వైద్యాధికారి

డాక్టర్ మురళీధర్



మరిపెడ,అక్టోబరన26,(ప్రభాతవార్త): యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవినాయక్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతొందని విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచి వారిని మత్తుకు బానిస చేస్తుందన్నారు. యువతను టార్గెట్‌గా చేసుకున్న యువత చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాపకింద నీరులా తన సామ్రాజాన్ని విస్తరించిందన్నారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువశాతం మంది ఉపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్ని వ్యాదులతో బాధపడుతున్నారని అన్నారు. టిబి, క్యాన్సర్ వంటి ప్రమాధకరమైన జబ్బుతో మంచపడుతున్నారన్నారు. గత 30సంవత్సరాల క్రితం యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లడం అరుదుగా ఉండేదని నేడు మత్తుపదార్థాలు సేవించే వారిలో ఎక్కువగా 15నుండి 50శాతం వరకు ఉండడం విచారకరం అన్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడ్డ వారు సామాజిక సంబందాలు కోల్పోతారని సన్నిహితులకు దూరంగా, కోపంగా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతున్నారని వారిలో వారే మాట్లాడుకుంటారని అన్నారు. మొదట్లో కొందరు మాత్రమే ఈ మత్తుకు అలవాటు పడి వ్యసనంగా మార్చుకొని అక్కడితో ఆగకుండా పక్కవారిని మత్తుపదార్థాలకు అలవాటుపడేలా చేసి క్రమంగా వారిని బానిసలుగా చేస్తారని తెలిపారు. గంజాయి పీల్చి డ్రైవింగ్ చేస్తే వారికే గాక ఇతరులకు ప్రమాధం అన్నారు. వారి మానసిక స్థితి క్రమేనా అధ్వన్నం అవుతుందని వారు మనుషులు లేని చోట మనుషులను ఊహించుకుంటూ హెలూసినేషన్స్ అనే విచిత్ర అనుభూతి చెందుతుంటారన్నారు. గంజాయి వ్యసనంగా ఉంటే పురుషుల్లో శుక్రకణాలు తగ్గే ప్రమాధం ఉంటుందని, స్త్రీలకు గంజాయి అలవాటు ఉంటే స్త్రీలు గర్భవతులు అయిన సందర్భంలో వారి పిల్లలకు కూడా సోకే ప్రమాధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ సోములు, అనిత, స్టాఫ్‌నర్స్ సుజాత, స్వర్ణ, ఏఎన్ఎం హరిశ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం



## అంబేద్కర్ అభయహస్తం అందజేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్26,(ప్రభాతవార్త):



రాష్ట్రంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు దళితబంధు పథకానికి బదులుగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన దళితులకు 12లక్షలను ఇస్తామని చెప్పారని ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామిని అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన దళితులందరికి అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12లక్షలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సుధారాణి, రాధ, నాగరాజు, రవి, రాజేందర్, రాజు, వీరన్న, ఎల్లయ్య, కీర్తన, జయలక్ష్మి, రమ, స్వరూప, జలేంద్ర, సరస్వతి, యమున, రజిత తదితరులు పాల్గొన్నారు.

## దేశసంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్న బిజెపి

బయ్యారం,అక్టోబర్26,(ప్రభాతవార్త):



దేశ సంపదను బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం స్థానిక బొందలపాటి ప్రసాద్‌రావు నగర్‌లోని సీతారాం ఏచూరి ప్రాంగణంలో చంటి, విజయ, వెంకన్నల అధ్యక్షతన జరిగిన సిపిఎం 9వ మహాసభలో వారు పాల్గొని జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదల పొట్టకొడుతున్నారని ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండడం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజురోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలుపరుచకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి హైడ్రా లాంటి కార్యక్రమాలకు ముందుకు తీసుకొచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామిలు అమలుపరుచకుంటే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో మండ రాజన్న, కుంట ఉపేందర్, శ్రీను, సత్యవతి, మధు, మండలకమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బంగారు పథకం సాదించిన సింధు

మరిపెడ,అక్టోబర్26,(ప్రభాతవార్త):



ఈ నెల 25న హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి తైక్వాండో అండర్-14 పోటీల్లో మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని పున్నెపుర్తి సింధు బంగారు పథకం సాదించింది. తైక్వాండో పోటీల్లో పథకం సాదించి ఈ నెల 26,27,28న వికారాబాద్ జిల్లాలోని తేజ ఫంక్షన్‌హాల్ నందు జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, ఉపాధ్యాయ బృందం సింధును అభినందించారు. తైక్వాండోలో సింధు రాణించడానికి శిక్షణ ఇచ్చిన తైక్వాండో కోచ్ కల్లెపల్లి రమేష్‌ను అభినందించారు.

## 28న కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ మెరిట్ జాబితా విడుదల

మహబూబాబాద్,అక్టోబర్26,(ప్రభాతవార్త):

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో నియమించనున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మెరిట్ జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యెడాది మార్చిలో ఎంఎల్‌హెచ్‌పి, స్టాఫ్‌నర్స్, ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్లు తదితర 37పోస్టులకు ధరకాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. వారికి నవంబర్ 6న 1:3నిష్పత్తిలో అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. 7న కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

కురవి,అక్టోబర్26,(ప్రభాతవార్త):



మండలంలోని హరిదాస్‌తండా గ్రామపంచాయతీకి చెందిన ధరావత్ రవికి శనివారం సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ శ్రీను, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ముదిరాజ్ సంఘం పరామర్శ

కురవి,అక్టోబర్26,(ప్రభాతవార్త):



మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలుపుల వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందంగా శనివారం ముదిరాజ్ సంఘం నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, మండలపార్టీ అధ్యక్షుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో సంఘం మండల వర్కింగ్ ప్రసిడెంట్ సుంచు శేఖర్, కృష్ణ, వెంకన్న, నాగేష్, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్26,(ప్రభాతవార్త):



గతనెల 16,17తేదీల్లో జరిగిన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల రెడ్యాలలో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 40మంది జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సక్రునాయక్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖోఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో జిల్లాస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈ నెల 29,30తేదీల్లో ఐటిడిఏ ఏటూరునాగారంలో జరిగే క్రీడల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. పిడి మోహన్‌నాయక్, ఉపాధ్యాయ బృందం వెంకన్న, లక్ష్మీదేవి, రాజు, సుదర్శన్, సంధ్యారాణి, శారధ, దేవ్, లక్ష్మయ్య, హన్మంతు, అరుణ్, పూల్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

-సిఐ రవికుమార్

బయ్యారం,అక్టోబర్26,(ప్రభాతవార్త):

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం బయ్యారం ఆటో సెంటర్ నుండి రామాలయం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేసేది ఒక్క పోలీస్ మాత్రమే అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి యే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

*తొర్రూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త,*

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమెల్మ్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం, హరిపిరాల గ్రామాల్లోని పెద్దచెరువులలో మత్స్యశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సంర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా



పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ముదిరాజ్ లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. అమ్మాపురం చెరువులో 50వేలు, హరిపిరాల చెరువులో 1 లక్ష 25 వేల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి బి. వీరన్న, ఏఎంసి చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, విక్రంరెడ్డి, శ్రావణ్ కుమార్, వరప్రసాద్, కిషన్ యాదవ్, చెవిటి సధాకర్, కిషన్ రెడ్డి, జగన్, తోట అశోక్, ముదిరాజ్ సంఘం నాయకులు ముత్తయ్య, దశరథం, సైదులు, శ్రీనివాస్, ఉపేందర్, యాదగిరి, బాలయ్య, లక్ష్మయ్య, సోమయ్య అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

*మరిపెడ,అక్టోబర్26,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతిబసు డిమాండ్ చేశారు. శనివారం తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చేముందు విద్యార్థులను అడ్డంపెట్టుకొని పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్, ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. మోసపూరితమైన హామిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు మొండిచేయి చూపిందన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న రూ. 8200కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కొలిపాక వీరేందర్, శరత్, మనోజ్, మనిషా, సృజన, వైష్ణవి, స్పందన, మురళి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాదించాలి

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్టును ఐకేపీ ఏపీఎం నాగార్జున ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి హాజరై క్యాంటిన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసిన గౌతమిపురం కాలనీకు చెందిన ప్రభు మహిళా సంఘ సభ్యురాలు బండ్ల అజ్మీరా ఈ క్యాంటిన్ ద్వారా ఆర్థిక పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్. శంకర్, ఎంపీవో సునీల్‌శర్మ, ఏఈవో ప్రసాద్, సీసీలు తులసీ, లీలావతి, అరుణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామ సమాఖ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీసీ యాజమాన్యం తమకు న్యాయం చేయాలి

**-పురుగుమందు డబ్బాతో మహిళా రైతు ఆందోళన**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామానికి చెందిన గిరిజన మహిళా రైతు నూకా రత్తమ్మ యాజమాన్యం తమకు న్యాయం చేయాలంటూ తన పొలంలో శనివారం పురుగుల మందు డబ్బా పట్టుకుని ఆందోళనకు దిగింది. తన పొలంలో తమకు అనుమతి లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా పైపులైన్ వేస్తుండగా శుక్రవారం రాత్రి కుటుంబసభ్యులతో కలిసి అడ్డుకుని ప్రశ్నించిన రత్తమ్మపై గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, ఐటీసీ పైపులైన్ పనులు చేస్తున్న సిబ్బంది దౌర్జన్యానికి దిగి దిక్కున్నచోట చెప్పుకో అంటూ బెదిరించారని ఆరోపించారు. దీంతో శనివారం బాధిత మహిళా పురుగుమందు డబ్బాతో ఆత్మహత్య చేసుకుంటానని ఆందోళనకు దిగింది. గత మూడు నెలలుగా తమ పొలంలో పైపులైన్ వేయకుండా ఆపుతున్నామని, ఐటీసీ యాజమాన్యం తమకు ఎలాంటి న్యాయం చేయకుండా పైపులైన్ వేస్తున్నారని, నష్టపరిహారం విషయమై ఐటీసీ యాజమాన్యంతో మాట్లాడనీయకుండా స్థానికంగా ఉన్న వ్యక్తులు అడ్డుపడుతున్నారని ఆరోపించింది. ఐటీసీ యాజమాన్యం, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని పేర్కొంది.

## జలగం వెంగళరావు ట్రస్ట్ ద్వారా సబ్సీడీపై మోటార్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**-చర్ల మండలం కుర్నపల్లి రైతుల్లా అభివృద్ధి చెందాలి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ట్రస్ట్ ద్వారా సబ్సీడీపై మోటార్లకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామానికి చెందిన రైతు సాగి శ్రీనివాసరాజు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని పెద్దకమలాపురం గ్రామంలోని రైతులు, గ్రామస్తులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ .. జలగం వెంగళరావు ట్రస్ట్ ద్వారా చర్ల మండలంలోని కుర్నపల్లి గ్రామంలో రైతులు సబ్సీడీపై మోటార్లను తీసుకుని ఆర్థికంగా లబ్ధి పొందారని, అదే అబివృద్ధి దుమ్ముగూడెం మండలానికి చెందిన రైతులు పొందాలని ఆయన రైతులకు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గిరిజన రైతులను దృష్టిలో పెట్టుకుని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులకు సబ్సీడీ మోటార్లు అందేలా తన వంతు కృషి చేస్తానని రైతులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వాసం రామ్‌కుమార్, గొంది గోపాల్‌రావు, వర్సా హరిబాబు, వర్సా ప్రసాద్, మర్మం నాగేశ్వరరావు, తునికి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## డాక్టర్ రుబీనా ఫర్హీన్ అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :*



మణుగూరు మండల కేంద్రంలోని ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల్లో చదువుకుని పట్టుదలతో టీఎస్‌పీసీ-వీఏఎస్ (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్)గా ఇటీవల అశ్వాపురం మండలంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్‌కే రుబీనా ఫర్హీన్‌కు విద్యాసంస్థల యాజమాన్యం తరుపున శనివారం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి రుబీనాను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల ఛైర్మన్ యూసఫ్, డైరెక్టర్లు ఖాదర్, యాకూబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవోను కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్‌ను కలిశారు. పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు, గుండాల, బూర్గంపాడు మండలాల్లోని సమస్యలను ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లారు. మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్‌వెల్ఫేర్ అప్‌గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(బాలికల) హాస్టల్ చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని, కళాశాలకు వెళ్లే రహదారికి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, హాస్టల్‌లో పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను పూర్తిచేయాలని, అశ్వాపురం మండలంలో పోడు రైతులకు త్రీఫేస్ విద్యుత్, మోటార్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం అశ్వాపురం మండలంలో అకాల వర్షాలకు వరదల్లో ఆటోకొట్టుకుపోవడంతో నిరాశ్రయులైన కలిబోయిన సందీప్‌కు రూ. 25వేలు ఆర్థిక సహాయం చెక్కు, ఎనిమిదిమంది రైతులకు పోడు భూముల పట్టాలు అందజేశారు. అనంతరం పినపాక నియోజకవర్గంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## మొక్కలు నాటిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :*

మణుగూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, భద్రాచలం మోటార్‌వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్, ఎఫ్ఆర్‌వో ఉపేందర్, కుర్షిద్ అహ్మద్, రమేష్‌బాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రసాంకేతిక రంగానికి గణితం ఒక గొప్పవరం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :

శాస్త్ర సాంకేతిక రంగానికి గణితం ఒక గొప్పవరం కేయూ గణిత విభాగంలో శనివారం విభాగ అధిపతి డా.భారవిశర్మ ఆధ్వర్యంలో ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గణితానికి సంబంధించిన లినియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణలు, అను అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది. రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి హాజరై గణితం, సైన్స్‌కు సాంకేతిక రంగానికి దోహదపడుతుందని అన్నారు. ఎన్ఐటీ వరంగల్ రిటైర్డు ఆచార్యులు ప్రొ వైఎన్.రెడ్డి, ప్రొ.ఎస్ఎస్వి ఎన్‌శర్మ ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, శాస్త్ర సాంకేతికరంగానికి లీనియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణాలు ఎలా ఉపయోగపడుతాయో వివరంగా ఉపన్యసించారు. యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్, డీన్ ఆఫ్ సైన్స్ ఆచారయ హనుమంతు పాల్గొని సమాజానికి గణితం యొక్క ఆవశ్యకత




తెలియచేశారు. కార్యక్రమంలో డా.ఎల్వీ రాజ్‌కుమార్, డా.తిరుమలదేవి, డా.సోమయ్య, డా.సౌజన్య, నాగయ్య, రవికుమార్, శ్రీలక్ష్మి, మంజుల, వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# డా.సావుల సురేష్‌సంస్మరణ సభ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :

కేయూ కామర్స్ విభాగం కాంట్రాక్టు అధ్యాపకుడు డా.సావుల సురేష్ సంస్మరణ సభను యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ డా.సురేష్‌కుటుంబాన్ని ఆదుకుంటామని ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 12యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపకుల సహకారంతో ఒకలక్ష 25వేల రూపాయల చెక్కును యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రాష్ట్ర బాధ్యులతో కలిసి సురేష్ కుటుంబానికి అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి మాట్లాడుతూ డా.సురేష్ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం వైస్‌ఛాన్సలర్‌తో



మాట్లాడుతామన్నారు. పాలకమండలి సభ్యులు డా.చిర్రా రాజు, కేయూ హాస్టల్ డైరెక్టర్ ఆచార్య రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటీ, కేయూ కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకులు ఆర్ట్స్ కళాశాల బీకాం విద్యార్థిని విద్యార్థులు కుటుంబ సభ్యులు భార్య ఉమారాణి కుమార్తెలు వైష్ణవి, సింధూజ పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా చూడాలి

### - ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్

పర్వతగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా సమానత్వంగా పనిచేయాలని ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు. శనివారం పర్వతగిరి క్షేత్ర కార్యాలయంలో పియు మేనేజర్ చింతం హిమవర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ హెచ్‌ఎం ప్రాజెక్టులో భాగంగా రైతుల ప్రాజెక్టు అమలు చేస్తున్నటువంటి బీసీఐ హెచ్‌ఎం రైతులతో కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి వ్యవసాయ కూలీలు పని ప్రదేశంలో మర్యాద పదమైనటువంటి విషయాలు కలిగి ఉండాలని ఎలాంటి వివక్షత లేకుండా చూడాలని సమానమైన పనికి సమాన వేతనం అందించాలని ఉద్దేశంతో ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగంగా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలను సజ్జువుగా సాగడం కొరకై వివిధ గ్రామాలలో జెండర్ కమిటీలను ఏర్పాటు చేశ్యారు. ఈ కమిటీ యొక్క ఉద్దేశం వ్యవసాయ కూలీలకు ఏమైనా అసంఘటిత జరిగితే కమిటీ పర్యవేక్షణలో సమస్యను పరిష్కరించుకునే విధంగా ఈ జెండర్ కమిటీలో గ్రామాలలో 3:4 ప్రకారం కమిటీని ఎంపిక చేశారు. పియు స్థాయిలో నూతనంగా జెండర్ కమిటీని ఏర్పాటు చేసి జెండర్ కమిటీ అధ్యక్షులుగా ఎం.బానమ్మ, ఉపాధ్యక్షులుగా వీ.స్రవంతి, కార్యదర్శులు పి.శంకర్, ముఖ్య సలహాదారులుగా భారతి, డిప్యూటి తహసీల్దార్ పర్వతగిరి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను నిర్మూలించడం కొరకై ప్రతి ఒక్కరు పాటుపడాలి. స్థానిక ఎస్ఐ ప్రవీణ్ మండలంలోని ప్రజ్వల్ ద్వారా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలలో బాల కార్మికుల నిర్మూలించడం కోసం ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది అనునిత్యం పనిచేయడం జరుగుతుందని మరింత అవగాహన తీసుకువచ్చి బాలకార్మిక రహిత మండలముగా తీర్చిదిద్దాలని ఎస్ఐ ప్రవీణ్ సూచనలు అందించడం జరిగింది. అనంతరం బాల కార్మిక నిర్మూలిందాం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్‌రావు, పాలకవర్గ సభ్యులు రాధిక, ప్రాజెక్టు ఎంఐఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్, ప్రాజెక్టు సిబ్బంది, డిప్యూటి తహసీల్దార్ వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి పాకలవర్గ సభ్యులు, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది, స్కైలాబ్, సుజాత, వెంకన్న, వేణు, భద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహిత గుస్సాడి మృతి బాదాకరం

### - వరంగల్ ఎంపి డా.కడియం

ప్రభాతవార్త- సుబేదారి:

ప్రముఖ గుస్సాడి నృత్య కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత కనకరాజు మరణం బాదాకరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య అన్నారు. గుస్సాడి నృత్యానికి జీవం పోసి ప్రపంచానికి పరిచయం చేసి గుస్సాడి రాజుగా పేరు గాంచిన కనకరాజు మృతి తీరని లోటు అన్నారు. గోండు కుటుంబంలో పుట్టి, గుస్సాడీ నృత్యాన్ని ఉనికి కొనసాగించడానికి ఎంతో కృషి చేసిన కనకరాజు, ఈ ప్రత్యేక గిరిజన నృత్యాన్ని వేలాది మందికి నేర్పించాలన్నారు. ఆయన తన కళను జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించడం ద్వారా గుస్సాడి నృత్యానికి ఎంతో ప్రాచుర్యం తీసుకువచ్చారని కొనియాడారు. కనకరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా భగవంతుడిని ప్రార్థించారు.

# డిపో మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

పర్వతగిరి, అక్టోబర్ 26, ప్రభ్భాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలో ఈ నెల 12న వడ్లకొండకు చెందిన తొర్రూరు డిపో మెకానిక్ మల్యాల రవి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతని కుటుంబానికి తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆదేశానుసారం డిపో ఉద్యోగులు శనివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎల్‌హెచ్ గోపాల్‌రెడ్డి, ధనుంజయ, రత్నాకర్, బిఆర్ కుమార్, వెంకన్న, వీ.వెంకన్న, సిస్టం సూపర్‌వైజర్ రవీందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.






# గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పెసరి శివ

గూడూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:



గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా గూడూరుకు చెందిన పెసరి శివ నియామకం అయ్యారు. ఈ మేరకు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తిస్వామి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్కతుర్తి మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక

### -జాతీయ మాల మహానాడు సభకు హాజరవ్వాలి

### -నిమ్మల మనోహర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో శనివారం వివిధ గ్రామాల నుండి వచ్చిన మాల నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నాయకులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ.. ఈనెల 28న ఎల్కతుర్తి మండల కేంద్రానికి హన్మకొండ జిల్లా అద్యక్షులు దవా రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోడుముంతల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కమిటీని వెయ్యడం జరుగుతుందని, కావున మాల నాయకులు అత్యధికంగా పాల్గొనాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉమ్మడి జిల్లా నాయకులు హాజరైతరాని వారు అన్నారు.

# విద్యార్థులు మత్తు పానియలకు దూరంగా ఉండాలి

### -పోలీస్ కల్సరల్ ప్రోగ్రాంలో కళాకారులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శనివారం పోలీస్ కళాకారులచే ప్రజలకు విద్యార్థులు మత్తుపానీయాల పట్ల, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆటా పాటల ద్వారా ప్రజలకు తెలియజేశారు. పోలీస్ కలకారులు ప్రజలకు కళ్ళకు అద్దం పట్టినట్లు వారి కళ నైపుణ్యముతో చూపెట్టడం, ప్రదర్శన చెయ్యడం వారు మంచి కళ ప్రదర్శన చేశారని ప్రజలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళాకారులు, స్థానిక పోలీసు అధికారులు, సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గణపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మండలంలో 12 కోట్లతో శంకుస్థాపనలు**

**-అంగన్వాడి భవన నిర్మాణాలకు, బీటి రోడ్ల శంకుస్థాపన**

*గణపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

గణపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మండలంలోని గాంధీనగర్, గణపురం, సీతారాంపూర్, నగరంపల్లి, ధర్మారావుపేట, పరుశురాంపల్లి, వెంకటేశ్వర్ల పల్లి, చెల్పూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలకు రోడ్లకు సుమారు 12 కోట్లతో శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులైతే ఆ ప్రాంతం నియోజకవర్గం రాష్ట్రం దేశ అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు నియోజకవర్గంలో నిలబెట్టుకునేందుకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని అన్నారు అంగన్వాడి కేంద్రాన్ని మోడల్ అంగన్వాడి కేంద్రంగా చేయడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ మార్కెటన కమిటీ వైస్ చైర్మన్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, గణపురం రైతు సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, చెల్పూర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి, ఎండి చోటేమియా, విడిదినేని, అశోక్ కట్కూరి శ్రీనివాస్, పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున గౌడ్, భోనాల రాజమౌళి, తాళ్లపల్లి భాస్కర్ రావు, అంగన్వాడి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

**వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణిలో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నునంచి దివ్యాంగులు, వయోవృద్ధులు వివిధ రకాల సమస్యల పరిష్కారానికి మొత్తం 8 దరఖాస్తులు సమర్పించారు. వాటిలో 4 డిఆర్‌డిఓ, 3 సంక్షేమ శాఖ, 1 సివిల్ సప్లైకు చెందిన ఫిర్యాదులను ఆయా శాఖలకు ఎండార్సు చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రాజమణి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగుల ఉన్నారు.




## రక్తదానం మరో నిండు ప్రాణం కాపాడుదాం

**వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

రక్తదానం చేసి మరో నిండు ప్రాణాన్ని కాపాడగలమని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ తెలిపారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకుని వరంగల్ కమిషనరేట్‌లో రక్తదాన శిబిరాన్ని శనివారం కమిషనర్ ప్రారంభించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఎంజిఎం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మ్‌డ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించారు. వారికి పండ్లు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరుసలో ఉంటారని, ముఖ్యంగా రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకంగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. పోలీసు సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు సురేష్ కుమార్, ఏసిపిలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, ఆర్ఐ లు శ్రీధర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, స్పర్జన్, రాజ్ ఇన్స్‌పెక్టర్లు సీతారెడ్డి, రామ కృష్ణ, ఆర్ఎస్ఐ శ్రవన్ కుమార్, ఎంజిఎం రక్తనిధి డాక్టర్ ఆశతో పాటు పోలీసు యూనిట్ వైద్యులు, పోలీసు అధికారులు, ఎంజిఎం సిబ్బంది పాల్గొన్నారు.





## వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

*చిన్నగూడూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:*

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో వరి పొలాలను శనివారం వ్యవసాయ శాస్త్రవేత్తలు మాలతి, క్రాంతికుమార్, రాంబాబు, మరిపెడ ఏడిఎ విజయచంద్ర, చిన్నగూడూరు మండల వ్యవసాయ అధికారి భాస్కర్‌లు పరిశీలించారు. వరి పంటలో వచ్చే సుడిదోమ రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## హనుమకొండ వరంగల్ జిల్లాల “వార్త” కార్యాలయ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా ఎంపీ కడియం కావ్య**

**అతిథులుగా డిసిసిడి చైర్మన్ రవీంద్రరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజ్**

*హనుమకొండ బ్యూరో ఇంచార్జ్ ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని సర్క్యూట్ హౌస్ రోడ్ విశాల్ భవన్ ప్రక్కన వార్త హనుమకొండ వరంగల్ జిల్లాల కార్యాలయాన్ని శనివారం రోజు ఉదయం వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఆర్ఎం జేవి రత్నం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ





కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వార్త బ్యూరో ఇన్చార్జ్‌లు ఆర్సి ఇన్చార్జిలతో పాటు వివిధ మండలాల నుండి పాత్రికేయ మిత్రులు వార్త కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తెలుగు జాతీయ దినపత్రికగా వార్త పత్రిక తన సేవలను అందిస్తుందని ఇలాగే తన సేవలను అందిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పేరుందాలని ఆశిస్తున్నాను. అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు వార్త హనుమకొండ బ్యూరో ఇన్చార్జ్ వేణు ప్రసాద్ వివిధ పత్రికల అధినేతలు పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాజ సేవకు చేయూత అవసరం.

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

*తొర్రూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:*

సమాజ సేవకు చేయూత అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.పట్టణంలోని 11వ వార్డులో రూ.20 లక్షల టియూఎఫ్ ఐడీసీ నిధులతో నిర్మించనున్న వివేకానంద యువజన సంఘం ఆడిటోరియం నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందింఆచల్సిన అవసరం ఉందన్నారు.సామాజిక సేవ కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు.స్వామి వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా స్థానిక వివేకానంద యువజన సంఘం కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు.ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు హనుమాన్ల రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలు నాందిగా నిలిచాయని,ఆ స్ఫూర్తితోనే రాజకీయాల్లో ముదండుగు వేస్తున్నానని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు మా కుటుంబ నిబద్ధత తెలుసునన్నారు.విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని,ఎక్కడా విమర్శలకు తావు లేదన్నారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి,ఏ ఎం సీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి,సంఘ మాజీ అధ్యక్షులు వజినెపల్లి అనిల్ కుమార్,కుర్ర శ్రీనివాస్,గట్టు కమలాకర్,ప్రతినిధులు విద్యాల వెంకటరమణ తంగెళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రాంబాబు,అల్లాడి హీరాధర్,తేరాల సోమన్న బుద్ధ శేఖర్,అజయ్, కౌన్సిలర్లు బిజ్జల అనిల్,దొంగరి శంకర్,బ్లాక్ అధ్యక్షులు హామ్యానాయక్,పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్,నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,తూనం శ్రవణ్,రాజేష్ యాదవ్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

